

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 20 ఏప్రిల్ 2024 12 పేజీలు


# నాడు గలగల..

# నేడు వెలవెల



- ఎండిపోయిన గంగనాల..
- నీరు లేక ఎండుతున్న పంటలు
- పంట దక్కించుకునేందుకు రైతుల శ్రమదానం
- ఇక్కట్లు తీర్చాలని కోరుతున్న రైతులు

సూర్య మెట్‌పల్లి

నాడు జల కళను సంతరించుకున్న గంగనాల ప్రాజెక్ట్ నేడు వెలవెలబోతుంది..నీటి తో పరవళ్ళు తొక్కిన గోదారమ్మ నేడు నీళ్లీవ్వనంటుంది. పంటలు ఎండిపోతయానే బయంతో రైతుల కళ్లలోనుండి గంగమ్మ దారలంగా కారుతుంది.. ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ రైతుల నీటి కష్టాలపై "సూర్య దినపత్రిక" ప్రత్యేక కథనం

2 లో



## నామినేషన్లు మొదలైన

కరీంనగర్ KARIMNAGAR

# అభ్యర్థి ప్రకటన లేదాయే

- కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి ప్రకటనలో జాప్యం
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని నియోజకవర్గ సమావేశాలు
- అధిష్టానం చర్యలతో కార్యకర్తల్లో ఆందోళన

సూర్య కరీంనగర్ ప్రతినిధి
బోనాల వెంకటేష్

పార్లమెంటు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయి నామినేషన్ల ప్రక్రియ మొదలైన కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రకటనలో జాప్యంపై సర్వత్ర చర్చ జరుగుతుంది.ఎన్నికలకు కేవలం కొద్ది రోజుల సమయం మాత్రమే వుండట ంతో ఇప్పటి వరకు అభ్యర్థి ప్రకటన చేయకపోవడం కార్యకర్తల్లో ఆందోళన కలిగిస్తుంది. ఇతర ప్రధాన పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడం...ఇప్పటికే ప్రచారంలో దూసుకెళ్లడం జరుగుతుంది. కాని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లేకుండానే నియోజకవర్గ కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తూ వస్తున్నారు.కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ శాసనసభ నియోజకవర్గాల వారిగా సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ అభ్యర్థి గెలుపుకు అందరూ కలిసి పనిచేయాలని సూచిస్తున్నారు.అధిష్టానం అధికారికంగా అభ్యర్థిని ప్రకటించక పోనప్పటికి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెలిచాల రాజేందర్ రావు పార్టీ అభ్యర్థని ప్రచారంలో ఉంది.ఏది ఏమైనా కాంగ్రెస్ అధిష్ఠానం చర్యలు కార్యకర్తలను ఆందోళనకు గురిచేస్తున్నాయి.



కార్యకర్తల సమావేశాల్లో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్ (ఫైల్ ఫోటో)

## నరేంద్ర మోడీ నియంతృత్వ పాలన పోవాలని

# ప్రజలు కోరుకుంటున్నారు

- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- భూ ఆక్రమణలకు పాల్పడితే వెంటనే వాటిని తిరిగి ఇచ్చేయండి
- ఏ పార్టీ వారైనా సరే ఉక్కు పాదం మోపుతాము

సూర్య కరీంనగర్ ప్రతినిధి

నరేంద్ర మోడీ నియంతృత్వ పాలన పోవాలని, మానవతావాది అయిన రాహుల్ గాంధీ గారి నాయకత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి (మిగతా 2లో)



## నీటి సంపులో పడి బాలుడు మృతి

2 లో

సూర్య మేడిపల్లి



## నేటి నామినేషన్లు

2 లో..

సూర్య కరీంనగర్ ప్రతినిధి - పెద్దపల్లి ప్రతినిధి




బండి సంజయ్ తరపున నామినేషన్ దాఖలు చేసిన బీజేపీ నాయకులు



పెద్దపల్లి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన కొప్పుల ఈశ్వర్



పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన గడ్డం వంశీ...

# నాడు గలగల...నేడు వెల వెల

**సూర్య మెట్‌పల్లి**

పక్షం రోజులుగా ముందెన్నడూ లేని విధంగా దంచి కొడుతున్న ఎండలకు నిండుకుండలా ఉండే గంగనాల ప్రాజెక్టు గండ్లు పడింది. నెర్రెలు బాసి బోసిపో తోంది. సాగునీరు లేక ఆయకట్టు బీటలు బారుతుంటే రైతులు దిక్కు తోసని స్థితి లో గుండెలు బదుకుంటున్నారు. చేతిక చ్చిన పంటను కాపాడుకోవాలని గంపె డాశ రైతుల ంతా జమై తలో చెయ్యేసి శ్రమదానం చేసినా పంట చేతికందని దుస్థితి నెలకొంది. ఇటీవల జలకళ సంత రించుకున్నగంగనాల ప్రాజెక్టు కళతప్పి నేడు వెల వెల బోతుంది. ఆయకట్టు కింద ఉన్న పంట పొలాలు సాగునీరు అందక ఎండిపోతున్నాయి. ప్రాజెక్టును అభివృద్ధి పరచ డంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. మరమ్మతులు లేక నిల్వనీరు లేకుండా పోతుంది. గోదావరి జలాలతో బీడు భూములను సస్య శ్యామలం చేయాలనే సంకల్పంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్వం 1959లో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండ లం వేములకుర్తి గ్రామ శివారులోని గోదావరి నదిపైన సుమారు రెండు మీటర్ల వెడల్పు, 2.5 మీటర్ల ఎత్తుతో అడ్డుగోడ (మత్తడి)ని నిర్మించారు. ఇబ్రహీంపట్నం, మల్లా పూర్ మండలాల్లోని ఆరు గ్రామాలకు చెందిన దాదాపు 2500 హెక్టార్ల వ్యవసాయ భూమికి సాగునీరు అందించే లక్ష్యంతో ఈ నీటిపారుదల పథకానికి రూపకల్పన చేశారు. నిరంత రం నిండుకుండలా తొణికిసలాడుతూ ఆయకట్టు రైతుల పాలిట కల్పతరువుగా ఉండి గంగనాల ప్రాజెక్టు ప్రసిద్ధి గాంచింది. అయితే మూడు, నాలుగేండ్లుగా వర్షపాతంతో ఎక్కువగా నీరు వచ్చిన స్టోరెజీ లేక పోవటం తో దిగువకు నీరు పోయి గోదావరీ నదిలోకీ చేరుతుంది. ఇటీవల భారీ వర్షాలు కురువడం, గోదావరి ఉధృత ప్రవాహంతో వరదనీటి చేరికతో నిండు కుండను తలపించిన ఖరీఫ్ లో మంచి పంటలు పండగా రైతులు అనందోదోత్సవం లో ఉండగా రభి లో గంగనాల ప్రాజెక్టు వెలవెలబోవటం తో రైతులు తీవ్ర ఆదోళనలో మునిగిపోయారు. చేతికొచ్చిన పంట ఎండిపోవడంతో ఆయకట్టు రైతాంగం ఆందోళన చెందుతోంది. వేములకుర్తి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో 17 సంఘాలకు చెందిన సభ్యులు, రైతులు ఎగువన ఉన్న మైసమ్మమూల, తునికీ దోరం వద్ద రాతిగోడ, గడ్డీ తో గంగనాల ప్రాజెక్ట్ కు నీరు తెచ్చె పనీలో శ్రమదానం చేశారు. అంతే కాక గంగనాల ప్రాజెక్ట్ తలుపు తుప్పు పట్టి పైకి లేవలేని స్థితిలో ఉడటం, సంబధిత నీటి పారుదల అధికారు లు పర్యవేక్షణ లేక పోవటం రైతులపాలిట శాపంగా మారింది. గంగనాల ప్రాజెక్ట్ క్రింద ఇప్పటికే వేసిన వరి పంట పోలాలు ఎండీ పోయే పరిస్థితి వచ్చింది. ఎగువన జగిత్యాల జిల్లా ములరాం పూర్- నిర్మల్ జిల్లా పోన్కల్ గ్రామ శివారులో నిర్మించిన సదర్ మాట్ బ్యారేజీ నిర్మాణ కాంట్రా క్టు దారులు గంగనాల మాటుకాలువకు వచ్చే పాయ లో రాళ్లు, చెత్త చేదారాన్ని చదును చేయటం తో ఆయకట్టు క్రింద ఉన్న ఇబ్రహీం పట్నం మండలం లోని వేములకుర్తి, యామ పూర్, ఫకీర్ కొండాపూర్, మల్లాపూర్ మండలం లోని నడీకుట, మొగిలిపేట్, ఓబులాపూర్, సంగెం శ్రీరాం పూర్, దామరాస్ పెల్లి,వాల్గోండ అయకట్టుకు నీరు అందటం కష్టంగా మారింది. రైతులు విడుతల వారిగా గంగనాల కు నీరుతెచ్చే యత్నం చేయక తప్పటం లేదు. సంబదిత శాఖ అధికారులు స్పందించి అయకట్టు ఇక్కట్లు తీర్చాలని కోరుతున్నారు.

### గంగనాల ప్రాజెక్ట్ నీరే మా పొలాలకు ఆధారం..

**- దేసెట్టి రవి రైతు**



గ్రామంలో నూటికి 90 శాతం మంది రైతుల పొలాలకు గంగనాల ప్రాజెక్ట్ కాలువపైనే అధారపడి ఉన్నారు. ప్రస్తు తం కాలువలో నీరులేక పోవటంతో ఎండకాలం పంటలు ఎలాగో అని అవే దన చెందుతున్నం. సంఘాల వారీగా వెళ్ళి పంటలకు నీరు తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం..

### అధికారుల పర్యవేక్షణ లేక ఎండిన కాలువ..

**- రాధరపు దేవదాస్ ఆయకట్టు రైతు**



వేములకుర్తి గంగనాల మాటు కాలువ సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లేక కాలువ గేటు పైకి, కిందకు లేవటం లేదు ప్రస్తుతం ఎండకాలం పొలాలు వేసినం నీరు పంటలకు అందక పోవటంతో కాలువలో శ్రమదానం చేసి నీరు తెచ్చుకునే ప్రయత్నం చేస్తున్నాం.

# నరేంద్ర మోడీ నియంతృత్వ పాలన పోవాలని ప్రజలు కోరుకుంటున్నారు

(మొదటి పేజీ తరువాయి)

సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు వెలిచాల రాజేందర్ రావుతో కలిసి శుక్రవారం నగరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో మార్నింగ్ వాక్ చేస్తూ, ఇండోర్ స్టేడియం, యోగా సెంటర్లో క్రీడాకారులతో కలిసి ఆడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎలక్ట్రోలార్ బాండ్ల ద్వారా వివిధ సంస్థల ద్వారా నల్లధనాన్ని తీసుకోవడానికి ఎలక్ట్రో బాండ్లను రూపొందించామనీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పడం నేరుగా అవినీతిని ప్రోత్సహించినట్టేనని అన్నారు. రాజకీయాలకు సంబంధం లేని తల్లుల గురించి ప్రస్తావన తెచ్చిన మూరు?డు బండి సంజయ్, తల్లి జన్మ గురించి నీ తల్లికి నువ్వు జన్మించినావు అని నర్స్ చెప్పితే నువ్వు ఆ తల్లికి కొడుకు అని చెప్పే విధంగా మాట్లాడుతున్నటువంటి మూరు?డు సంజయ్, నీకు జ్ఞానము ఉందా, ప్రతి తల్లి ఆలోచన చేయవలసిన అవసరం ఉంది ఇవ్వాలా అని అన్నారు.బండి సంజయ్ కి ఆస్కార్ అవార్డు ఇవ్వాలి. ఎన్నికలు రాగానే ఒకసారి ఎంఐఎం వాళ్లు దాడి చేశారని నాటకం ఆడుతాడు, మరోసారి మంగళసూత్రము అమ్ముకున్న అంటూ ఎన్నికల ముందు నాటకాలు ఆడటం సంజయ్ కు అలవాటేనని అన్నారు.బండి సంజయ్ కి గంగుల కమలాకర్ కు ఉన్న స్నేహం అందరికీ తెలిసిందే ,వినోద్ రావును ఓడించడానికి గంగుల కమలాకర్ నీతో ఏ విధంగా కుమ్మక్కు అయ్యిండో తెలుసు, స్మార్ట్ సిటీ విషయంలో అభివృద్ధి విషయంలో ఒకరినొకరు ఎందుకు ప్రశ్నించుకుంటలేరో అందరికీ తెలిసిన విషయమే, ఉప్పు, నిప్పు లాగా ఉన్న మీరు పాలు, నీళ్లలాగా ఎందుకు కలిసి పోయింద్రు? అని అన్నారు. ఎవరైనా భూ ఆక్రమణలకు పాల్పడితే వెంటనే వాటిని తిరిగి ఇచ్చేయండి, లేదంటే ఏ పార్టీ వారైనా సరే ఉక్కు పాదం మోపుతామని చెప్పాము అక్రమ దారులను అరెస్టు చేయించాం అని అన్నారు. ఎన్నికల కోడ్ పూర్తి అయిన వెంటనే నగరంలో ఏదైనా సమస్య ఉంటే మాకు తెలపండి వాటిని పూర్తి చేసి పరిష్కరిస్తాం అని అన్నారు. ఈ మార్నింగ్ వాకులో మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్, నాయకులు వైద్యుల అంజన్ కుమార్ లతోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ ప్రాంత అభివృద్ధికి ఎనలేని సేవ చేసిన 'గీట్ల '.

## - ఆయన ఆశయ సాధనకు కృషి - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఈ ప్రాంత అభివృద్ధికి స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుంద రెడ్డి ఎనలేని సేవ చేశారని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పేర్కొన్నారు. శుక్రవారం స్వర్గీయ గీట్ల ముకుంద రెడ్డి పదవ వర్ధంతి వేడుకలను ఆయన స్వగ్రామం కాల్వ శ్రీరాంపూర్ మండలం కునారం గ్రామంలో ముకు ంద రెడ్డి తనయుడు గీట్ల రాజేందర్రెడ్డి, మనవడు మనీష్ రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముకుంద రెడ్డి ఘాటు వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. అనంతపురం ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుంద రెడ్డి ఈ ప్రాంత రైతాంగానికి సాగునీటి కోసం, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కోసం, రైతులకు విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు తో పాటు అన్ని రంగాల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని, ఆయన సేవలు మరిచిపోలేనివని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త నిరంతరం కృషి చేయాలన్నారు.పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ అభివృద్ధి కోసం కంకణ బద్ధులై తుది శ్వాస వరకు అంకిత భావంతో పనిచేసిన గొప్ప మహానుభావుడు ముకుంద రెడ్డి అన్నారు. గ్రామ స్థాయి సర్పంచ్ నుండి ప్రారంభమై సమితి ప్రెసిడెంట్ గా, మూడు సార్లు ఎమ్మెల్యేగా పెద్దపల్లి ప్రాంత అభివృద్ధికి నిరంతరము కృషిచేసి, ప్రజల విశ్వాసాన్ని పొందిన గొప్ప వ్యక్తి ముకుంద రెడ్డి అన్నారు. ఆయన పేరును చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తానని, పెద్ద పల్లి ప్రజానీకానికి ముకుంద రెడ్డి లేకపోవడం తీరని లోటని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ఆయన ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, నాయకులు డొంకెన మొగిలి, గాజనవేన సదయ్య ,ఎండి మునీర్, కొల్లూరి రాజమల్లు, ఎండి సజ్జు, ఓరుగంటి కొమురయ్య గౌడ్, తులా మనోహర్ రావు. సాదనవేన కొమురయ్య, మాదాసి సతీష్, యాట మల్లారెడ్డి ,ఆరెల్లి రమేష్, పులి ఇంద్రకరణ్ రెడ్డి, పనాస మల్లయ్య, మేడి అశోక్ గౌడ్, శ్రావణ్ కుమార్, ఆకుల స్వామి వివేక్ పటేల్, శివరా మకృష్ణ, సురేష్, నారాయణ, గ్రామస్తులు, జిల్లా ,మండల, గ్రామస్థాయి నాయకులు, ముకుంద రెడ్డి అభిమానులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బండి సంజయ్ తరపున నామినేషన్ దాఖలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి బండి సంజ య్ తరపున బిజెపి నాయ కుడు బంద రమణా రెడ్డి శు క్రవారం జిల్లా ఎన్ని కల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతికి ఒక సెట్ నామినేషన్ పత్రాలను అందజేశారు. కలెక్టర్ ఛాంబర్ లోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఆయన అందించారు. రమణారెడ్డి వెంట మాజీ ఎమ్మెల్యే బుడిగే శోభ, బిజెపి నాయకులు గంగాడి కృష్ణారెడ్డి, ప్రతాప రామకృష్ణ, డి శంకర్ పాల్గొన్నారు. పోలీస్ అధికారులు మూడంచెల భద్రత వ్యవస్థను కట్టుదిట్టంగా ఏర్పాటు చేశారు. టౌన్ ఏసిపి నరేందర్ నేతృత్వంలో బందో బస్తు నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశా య్, లక్ష్మి కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# నామినేషన్ వేసిన బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పార్లమెంట్ స్థానా నికి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. నామి నేషన్ పత్రాలను ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్‌కి అందజేశారు. అనంతరం నిర్వహిం చిన రోడ్ షో కు హాజరైన భారీ జనాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలోనే ఎ రాష్ట్రంలో జరుగని అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వం లో కెసిఆర్ సారధ్యంలో తెలంగాణ లో జరిగిందన్నారు. కేసీఆర్ నాయకత్వలో ఎన్నో సంక్షేమ పథకాలు చెప్పటి పేద ప్రజలకు మేలు జరిగేలా చేశారన్నారు, రైతు బంధు, రైతు భీమా, 24 గంటల కరెంటు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్టు, పిన్షన్స్ ఇలా ఎన్నో పథకాలు చేపట్టిన ఏకైక నాయకుడు కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేయడానికి సాధ్యం కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిందని అన్నారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వల్ల నాలుగు నెలల కాలంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పార్లమెంటు ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తమ ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. బిఆర్ఎస్ కార్యకర్తలు గ్రామాల్లో గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ విస్తృతంగా ప్రచారం చేస్తూ పార్లమెంటు ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, దుర్గం చిన్నయ్య, బాల్క సుమన్, దాసరి మనోహర్ రెడ్డి, ఎమ్మెల్సీ భానుప్రసాదరావు, జడ్పీ చైర్మన్ పుట్ట మధు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# నీటి సంపులో పడి బాలుడు మృతి

**సూర్య మేడిపల్లి**

బిమేడిపల్లి మండల కేంద్రంలోని పాలుబోయిన రమేష్ యొక్క ఇటుకబట్టిలో కూలి పనిచేస్తున్న ఒరిస్సా రాష్ట్రం నుండి వచ్చి కూలి పనిచేస్తున్న బైగాని సాబార్ అనే యువతి కొడుకు పరమేశ్వర్07 ఇటుక బట్టిలోని తన నివాసం ముందున్న నీటి సంపులో ఇతర పిల్లలతో కలిసి స్నానం చేయటం కోసం వెళ్లి నీటి సంపులో మునిగి మరణించాడు.మృతుని తల్లి బైగానీ శాబార్ స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా సంఘటనా స్థలాన్ని ఎస్ ఐ శ్యామ్ రాజ్ పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎన్నికల సందేహాలు, ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూం ఏర్పాటు....

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఎన్నికల సందేహాల నివృత్తికి, ఫిర్యాదులు నమోదు చేయడానికి 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని పెద్దపల్లి సహాయ ఎన్నికల అధికారి బి.గంగయ్య శుక్రవారం తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో 02-పెద్దపల్లి లోక్ సభ నియోజకవర్గం లోని 025- పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో రెవిన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో సందేహాల నివృత్తి కొరకు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించిన ఫిర్యాదులు నమోదు చేయడానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఇది ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రతిరోజు 24 గంటల పాటు అందుబాటులో ఉంటుందని, ఎన్నికల నిర్వహణ పట్ల సందేహాలు, ఫిర్యాదుల నమోదుకు కంట్రోల్ రూమ్ నెంబర్ 9398993638 నందు సంప్రదించాలని బి.గంగయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పొన్నం దమ్ముంటే మంత్రి పదవికి రాజీనామా చేసి ఎంపీగా పోటీ చేయ్

## - బండి సంజయ్ తరపున నామినేషన్ దాఖలు చేసిన బీజేపీ నేతలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పొన్నంకు దమ్ముంటే ఆయనే నేరుగా పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయాలని బీజేపీ నాయకులు సవాల్ విసిరారు. ప్రజల్లో ఎవరికి ఎక్కువ ఆదరణ తెలిపోతుందని పేర్కొంది.శుక్రవారం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బండి సంజయ్ కుమార్ తరపున పార్టీ కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ప్రతాప రామక్రిష్ణ, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, కరీంనగర్ కార్పొరేషన్ మాజీ మేయర్ డి.శంకర్, కార్పొరేటర్ రమణారెడ్డి తదితరులు కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సంద ర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూగత కొద్దిరోజులుగా మంత్రి పొన్నం ప్రభాకర్ మా పార్టీపైన,ఎంపి బండి సంజయ్ పైన అవాకులు చవాకులు పేలుతున్నడు. మైక్ దొరికింది కదా.. నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నడు.. మంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నాననే



సోయి కూడా మర్చిపోయి బజారు మనిషిలా వాగుతు న్నడు చివరకు న్యాయ స్థానాలపైన కూడా ఆరోప ణలు చేస్తున్నడు.. లిక్కర్ స్కాం నిందితుడు శరత్ చంద్రారెడ్డి బీజేపీకి రూ.500 కోట్ల ఎలక్ట్రోరల్ బాండ్స్ ఇయ్యగానే కోర్టు ఆయనకు బెయిల్ ఇచ్చిందని అంటున్నడు శరత్ చంద్రారెడ్డికి బెయిల్ ఇచ్చింది గౌరవ సుప్రీంకోర్టు బెయిల్ కు, బాండ్స్ కు సంబంధమేంది? సుప్రీంకోర్టుపైనే అవినీతి ఆరోపణలు చేస్తున్న డంటే.. ఏమనాలి? వెంటనే గౌరవ సుప్రీం కోర్టు పొన్నం వ్యాఖ్యలను సుమోటోగా తీసుకుని నోటీసులు జారీ చేయాలని అభ్యర్థిస్తున్నానని అన్నారు.పొన్నంను చూస్తే జాలేస్తోంది. ఏ సర్వే చూసినా బండి సంజయ్ బంపర్ మెజారిటీతో గెలవబోతున్నడని తేలడంతో పొన్నంకు ఫ్రస్టేషన్ ఎక్కువైంది. అందుకే కరీంనగర్ నుండి అభ్యర్థి ఎవరో కూడా తేల్చలేకపోతున్నరు. ఘోరంగా కాంగ్రెస్ ఓడిపోతే మంత్రి పదవికే ఎసరొస్తుందనే భయం పట్టు కుంది. అందుకే పిచ్చి పట్టినట్లుగా సైకో లెక్క మాట్లాడుతున్నడు. కాంగ్రెస్ నేతలకు నా సూచన "ఆయనకు మంచి డాక్టర్ తో ట్రీట్ మెంట్ ఇప్పించండి అని అన్నారు. రాజకీయాల్లో ఉన్న ప్పుడు ముఖ్యంగా మంత్రిగా ఉన్నప్పుడు చేసే వ్యాఖ్యలు ఆదర్శంగా, హుందాగా ఉంటే ప్రజల హర్షిస్తారు.. కానీ పొన్నం శ్రుతి మించి మీడియాలో హైలైట్ అయ్యేందుకు అడ్డగోలుగా ఎదుటి వారిపై ఆరోపణలు చేస్తూ సభ్యసమాజం అసహ్యించుకునేలా వ్యవహరి స్తున్నారు.. పొన్నం ప్రభాకర్ వద్దకు వెళ్ళాలంటే ఆ పార్టీ నేతలే భయపడుతున్నారు... చివరకు మీడియా వాళ్ళను కూడా తిడుతున్నాడు అని అన్నారు.

# పలువురు కాంగ్రెస్ లో చేరిక

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 12, 24వ వార్డులకు చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొంత రమేష్, సందమల్ల నరేష్, కిరణ్ రెడ్డి, బత్తిని రవీందర్, సందమల్ల బాబు, దుబాసి బాబు, గునిగంటి శ్రీనివాస్, శ్రీనివాస్, సందమల్ల రాజమొగిళి, నర్సింగం, రమేష్, రఘుపతి, మధు, అశోక్, పిట్టల రవి, సమ్మయ్య, సంపత్, రాజమల్లు, ఐలయ్య, కాతం లక్ష్మీ, రాణి, సరోజన, సబిత, సుజాత, లలిత తదితరులు పాల్గొన్నారు.

# గుండేటి లక్ష్మి కళ్ళు సజీవం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణానికి చెందిన గుండేటి లక్ష్మి (73) అనారోగ్యంతో మృతి చెందగా వారి భర్త గుండేటి పోశయ్య కుమారులు అంజయ్య,రాజ్ కుమార్ లు లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి కి సమాచారం అందించి నేత్రదానం చేస్తామని తెలిపారు.లయన్స్ క్లబ్ వారు మృతుడి కుటుంబ సభ్యుల కోరిక మేరకు గుండేటి లక్ష్మి నేత్రాలను ఎల్ వి ప్రసాద్ ఐ హాస్పిటల్ టెక్నీషియన్ గాజుల సతీష్ ద్వారా సేకరించి హైదరాబాదులోని ఎల్ వి ప్రసాద్ ఐ హాస్పిటల్ కు తరలించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ కొల్లూరి జితేందర్ మాట్లాడుతూ వీరి నేత్రాలు ఇద్దరు అంధులకు చూపును ఇస్తాయన్నారు.వారు భౌతికంగా మరణించినా వారి నేత్రాలు సజీవంగా ఉంటాయని తెలిపారు.ఈ సందర్భంగా పుట్టెడు దుఖంలోనూ ఉదారత చాటిన మృతురాలి కుటుంబ సభ్యులను అభినందిస్తూ నేత్రదాత గుండేటి లక్ష్మి పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి రాజేష్ పవార్, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ కొల్లూరి జితేందర్, కుటుంబ సభ్యులు కుటుంబ సభ్యులు కుమ్మరి అంజయ్య, కుమ్మరి లచ్చయ్య , నాగరాజు, చిన్నా పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యునిగా అల్లెంకి సంతోష్ రాజ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యునిగా కరీంనగర్ పట్టణానికి చెందిన అల్లెంకి సంతోష్ రాజ్ నియ మితులయ్యారు. ఈ మేరకు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి



కృష్ణారెడ్డి శుక్రవారం రోజున నియామకపు ఉత్తర్వుల ప్రకటన విడుదల చేశారు. తనపై నమ్మకం తో బిజెపి కరీంనగర్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పదవికి అవకాశం కల్పించిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు సంతోష్ రాజ్ తెలిపారు. కరీంనగర్లో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి , ఇది జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ గెలుపు కోసం శాయ శక్తుల కృషి చేస్తానన్నారు.

# జిల్లా ప్రధాన కార్యదర్శిగా పారునంది జలపతి నియామకం

**సూర్య తిమ్మాపూర్**



ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లాస్థాయి విస్తృత స్థాయి సమావేశం కరీంనగర్ కృషి భవన్ లో నిర్వహించారు. ఈ సమావే శంలో నూతన జిల్లా కార్యవర్గాన్ని నియమించారు. ఇందులో భాగంగా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన పారునంది జలపతిని జిల్లా ప్రధాన కార్యదర్శిగా జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య నియమించినారు. ఈ సందర్భంగా జలపతి ఆయన మాట్లాడుతూ జిల్లాలో అంబేద్కర్ సంఘాన్ని బలోపేతం చేయుటకు నా వంతుగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు.తన నియామకానికి సహకరించిన జాతీయ కోఆర్డినేటర్ వరుణ్ కుమార్,రాష్ట్ర అధ్యక్షుడు వినయ్ కుమార్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు కలువల రామచంద్రం, కాంపల్లి సతీష్,రాష్ట్ర కార్యదర్శి సాంబారి కొము రయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వంతడుపుల సంపత్, జిల్లా అధ్యక్షులు జేరిపోతుల మహేందర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎన్నికల వ్యయ వివరాలను పారదర్శకంగా నమోదు చేయండి

## - ఎన్నికల వ్యయ పరిశీలకులు అశ్విన్ కుమార్ పాండే

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఎన్నికల వ్యయ వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలని ఎంసీఎంసీ కమిటీ సభ్యులకు కరీంనగర్ లోక్ సభ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు అశ్విన్ కుమార్ పాండే సూచించారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ లోని మీడియా సెంటర్, కంట్రోల్ రూమ్ ను ఆయన పరిశీలించారు. మీడియా సెంటర్ పనితీరుతో పాటు పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో వచ్చే ఎన్నికల ప్రకటనలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా పెయిడ్ ఆర్టికల్లను పర్యవేక్షిస్తూ వ్యయ వివరాలు నమోదు చేయాలని పేర్కొన్నారు.కంట్రోల్ రూమ్ పనితీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. సీ విజిల్ యాప్ ద్వారా వచ్చిన కేసులు ఎన్ని.. వాటికి తీసుకున్న చర్యలు.. 1950కి ఎన్ని కాల్స్ వచ్చాయి.. ఎన్ని పరిష్కరించారు.. సువిధ పర్మిషన్లకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి.. ఎన్ని అనుమతులు ఇచ్చారు.. అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన వాటిపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ కొండయ్య, ఏపీఆర్ఓ వీరాంజనేయులు, కంట్రోల్ రూమ్ నోడల్ ఆఫీసర్ ఎస్ నాగార్జున, పోలీస్ అధికారి శ్రీనివాస్, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సహన పటేల్ ను అభినందించిన తెలంగాణ మున్నూరు కాపు ఉద్యోగుల సంఘం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ మున్నూరు కాపు ఉద్యోగుల సంఘం, విశ్రాంత ఉద్యోగుల సంఘం కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యుల ఆధ్వర్య ంలో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ప్రకటించిన ఫలితాలలో 739 ర్యాంకు సాధించిన మన మున్నూరు కాపు ముద్దుబిడ్డ కొలనుపాక సహన పటేల్ ని సన్మానించి అభినందనలు తెలియజేసినారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీ వీర బుచయ్య పటేల్ , కామ సతీష్ పటేల్ రాష్ట్ర కోశాధికారి మామిడి రమేష్ పటేల్,, కిషన్ పటేల్ నాగులు పటేల్ , శ్రీనివాస్ పటేల్ , సునీల్ పటేల్ , నరసయ్య పటేల్ , సుధీర్ పటేల్, డి రాజన్ బాబు పటేల్ పాల్గొన్నారు.

# నాగులమ్మ స్థిరప్రతిష్టలో పాల్గొన్న ఎంఎల్ఏ కవ్వంపెల్లి

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలంలోని పర్లపల్లి గ్రామంలో నాగులమ్మ స్థిరప్రతిష్ట నిర్వహిచగా అమ్మ వారి మహోత్సవంకు మానకొం డూర్ నియోజకవర్గ శాసనస భ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని అమ్మవారికి పూజలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పర్లపెల్లి గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హుజురాబాద్ కు రాక

**సూర్య, హుజురాబాద్:**

హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి శనివారం హుజురాబాద్ లో పర్యటిస్తారని టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. శనివారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో కరీంనగర్ పార్లమెంట్ టిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ తో కలిసి వాకర్స్ తో మాటామంతి నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

# ఏఐఏవైఎస్ జిల్లా ఉపాధ్యక్షులుగా వెంకటేశ్వరరావు

**సూర్య, హుజురాబాద్**



ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం (ఏఐఏవైఎస్) జిల్లా ఉపాధ్యక్షులుగా హుజురాబాద్ కు చెందిన న్యాయవాది అందే వెంకటేశ్వర రావును నియమించినట్లు సంఘం జాతీయ అధ్యక్షులు కో ఆర్డినేటర్ ఎస్. వరుణ్ కుమార్, జాతీయ సీనియర్ ఉపాధ్యక్షులు ఎం. బాపయ్యలు తెలిపారు. తనకు ఇచ్చిన పదవిని దృష్టిలో పెట్టుకొని సంస్థ బలోపేతానికి కృషి చేస్తానని వెంకటేశ్వరరావు తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రాలలో గ్రామ సభలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్, రేణికుంట, అల్గునూర్, ఇంద్రనగర్, అంగన్వాడీ కేంద్రాలలో గ్రామ సెక్రెటరీల అధ్యక్షతన మహాత్మానగర్ కేంద్రంలో కరీంనగర్ రూరల్ సీడీపీవో ముఖ్య అతిథిగా కలెక్టర్ ఆదేశాల ప్రకారం శుక్రవారం గ్రామసభలు నిర్వహించడం జరిగింది..ప్రతీ శుక్రవారం ఈ సభ మండల స్థాయి,గ్రామ స్థాయిలో నిర్వహించవలసి వుంటుంది. ఈ సభలో పిల్లల ఎదుగుదల సామ్, మామ్ సమస్యలు, ప్రీ స్కూల్ యాక్టివిటీస్,అనుబంధ పోషక ఆహారం,%ూఔజ% లో రికార్డులు, రిజిస్టర్ లు, స్త్రీలకు సంబంధించిన సమస్యలు,ఎనీమియా సమస్యలు, ఆయుష్, యోగా, సాధారణ ప్రసవాలపై అవగాహన,సీజనల్ వ్యాధులు వంటి అంశాల గురించి తెలియజేయడం జరుగుతుంది.అందరూ అన్ని అంశాల నివేదికలు అందుబాటులో ఉంచుకోవలసి వస్తుంది.అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకి Early Child hood care, education.. Annual day నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కరీంనగర్ రూరల్ సీడీపీవో సబితా , icds supervisor శ్రీలత,, గ్రామ సెక్రెటరీలు, హెల్త్ సిబ్బంది, icds సిబ్బంది,అంగన్వాడీ కార్యకర్తలు కవిత,పద్మ, అంబిక,ఆయలు పాల్గొన్నారు.

# పార్టీ మారే వారితో నష్టం లేదు

**- కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్**

**సూర్య మెట్‌పల్లి:-**

బీ ఆర్ ఎస్ పార్టీని వీడి వేరే పార్టీలో చేరుతున్న వారితో పార్టీకి ఎటువంటి నష్టం లేదని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. గత కొద్దిరోజులుగా కొంత మంది బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న విషయంపై ఎమ్మెల్యే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో జరిగిన టెలి కాన్ఫరెన్స్ లో స్పందించారు. బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ, తెలంగాణ సాధించిన పార్టీ, తెలంగాణ ప్రజల బాగు కోసం పని చేసే పార్టీ అని కొందరు అవకాశవాదులు పార్టీ మారితే జరిగే నష్టం ఏంలేదని కానీ పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఇప్పుడు కాంగ్రెస్ చేస్తున్న ప్రజావ్యతిరేక పాలనపై ప్రజల తరుపున కొట్లాడాల్సింది పోయి... అధికారం లేకుంటే బతకలేని పరిస్థితిలో ఉండుడు కేవలం అది వారి స్వప్రయోజనం తప్ప ప్రజల కోసం కాదని అన్నారు. 70 ఏండ్ల వయసులో కేసీఆర్ కాలుకు ఆపరేషన్ అయినప్పటికీ విశ్రాంతి లేకుండా రైతులకోసం పోరాడుతున్నారు అని ఈ కష్ట కాలంలో తెలంగాణ ప్రజల తరువున పోరాడుతున్న కేసీఆర్ అందరు ఉండాల్సింది పోయి స్వప్రయోజన కోసం పార్టీ మారడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. బీజేపీతో పొత్తు ఒప్పందానికి వ్యతిరేకంగా ఉన్న కారణంగా కేసీఆర్ మీద కోపంతో కవిత ను అరెస్ట్ చేసి జైల్లో వేసారని ఏ తప్పు చేయని కవిత త్వరలోనే కడిగిన ముత్యంలా బయటకి వస్తారని అన్నారు. గతంలో 2009,2010లో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సందర్భంలో చాల మంది టీఆర్ఎస్ నాయకులని ప్రలోభ పెట్టి కాంగ్రెస్ లో చేర్చుకున్నరని ఆ సమయంలో కొద్దీ మంది నాయకులతో వందలాది మంది కార్యకర్తలతో రెండు ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచామని గుర్తు చేసారు. ప్రజల మంచి కోసం పని చేయాలనీ తపన ఉంటె ప్రజలే అండగా ఉంటారన్నారు, ఇలాంటి అవకాశవాద నాయకులు పోతే ఎం



ఇబ్బంది లేదని.... ఇప్పటికి పార్టీతో వేలది మంది కరుడుగట్టిన తెలంగాణ వాదులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారని రాబోయే ఎన్నికల్లో ఇప్పుడున్న నాయ కులని సర్పంచులుగా, ఎంపిట ీసిలుగా గెలిపించుకునే బాధ్యత తనదని అందరు భరోసాగా ఉండాలని కోరారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు కోసం అందరు కలిసికట్టుగా పని చేయాలనీ. కాంగ్రెస్,బీజేపీ పై ఉన్న ప్రజావ్యతి రేకతతో, రైతు వ్యతిరేక విధానాలతో, అబద్దపు మోసాలతో. బీసీ బిడ్డలని కాండమ్ లు అమ్ము కోండి అని కాంగ్రెస్ కుట్రపూరిత అహంకార మాటలకూ వ్యతిరేకంగా ప్రజలు ఉన్నారని. కాంగ్రెస్, బీజేపీలకు తగిన గుణపాఠం తెలపాలంటే నిజామాబాద్ పార్లమెంట్ మెంబర్ గా బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి కోరారు.

## రైలు కింద పడి మైనర్ బాలిక ఆత్మహత్య

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్ రైల్వే ట్రాక్‌పై కైకేయి (17) అనే బాలిక శుక్రవారం రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతురాలు ఒడిస్సాకు చెందిన బాలికగా గుర్తించారు. రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాగా బాలిక చల్ గల్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇటుక బట్టీల్లో పని చేసే కూలీగా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే మృతురాలు ఆత్మహత్యకు పాల్పడిందా లేక ఎవరైనా హత్య చేసి రైలు పట్టాలపై పడేశారా అన్న సందేహాలు వ్యక్తం అవు తున్నాయి

## కాంగ్రెస్ లో చేరిన జీవన్

**సూర్య మెట్‌పల్లి**



ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి నాయకుడు దేసెట్టి జీవన్ కాంగ్రెస్ పార్టీలో చేరాడు. ఆయనకు నిజామాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డి గెలుపుకోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**సూర్య,రాయికల్**



వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి డి ఆర్ డి ఓ సంపత్ రావు అన్నారు. రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న కొనుగోలు కేంద్రాన్ని,అలాగే ఆలూరు గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో, అలియా నాయక్ తండ గ్రామంలో సెర్ఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తేమ తక్కువ ఉన్న వరి ధాన్యం తీసుకువచ్చి,మద్దతు ధర పొందాలని ఆయన అన్నారు. వరి ధాన్యం క్వింటాల్ కి గ్రేడ్ ఏ రకానికి రూ. 2203 అని, కామన్ గ్రేడ్ ధాన్యానికి 2183 మద్దతు ధర ప్రభుత్వం కల్పిస్తున్నదని రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సెంటర్ నిర్వాహకులు రైతులకు అన్ని రకాల వసతులు కల్పించి కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. వీరి వెంట ఎంపీడీవో చిరంజీవి ఐకెపి ఎపిఎం శ్రీనివాస చక్రవర్తి,సి సి లు, కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఈనెల 22న కొబ్బరికాయల వేలం పాట

**సూర్య వెల్లటూర్**



జగిత్యాల జిల్లా వెల్లటూర్ మండలం కోటిలింగాల పార్వతీకో టేశ్వర స్వామి ఆలయం లో టెంకాయల, పూజ సామాగ్రి విక్రయానికి, కొబ్బరికాయల ముక్కల ప్రొగుచేసుకోవడనినికి బహిరంగ వేలం పాట ఈ నెల 22న ఉదయం 11గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కాంతరెడ్డి శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. జూన్ 1,2024నుండి మే 31,2025 వరకు సంవత్సరం పాటు విక్రయం చేపట్టవచ్చని ఆయన తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొనవల్సిన వారు 22 న ఉదయం 10గంటల లోపు రూ. 200 చెల్లించి షెడ్యూల్ టెండర్ ఫారం తీసుకోని, కొబ్బరికాయల, పూజసామాగ్రి కి 3లక్షలు, కొబ్బరికాయ ముక్కలు ప్రొగు కు రూ. 30వేలు డిపాజిట్ చెల్లించాలని ఈవో తెలిపారు. ఈ టెండర్ దక్కించుకున్నవారు వారం రోజుల లోపు పూర్తి పేమెంట్ చెల్లించాలని,లేని యెడల డిపాజిట్ చేసిన రుపాయలు జప్తి చేసి తిరిగి వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కాంతరెడ్డి పేర్కొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని పాత బస్ స్టాండ్ సమీపంలోని ఓల్డ్ హై స్కూల్ లో శుక్రవారం లయన్స్ ఐ హాస్పిటల్ - రేకుర్తి వారి సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్స శిబిరము ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కంటి శుక్లాలకు 200 మందికి పైగా రోగులను పరీక్షించి మొత్తం 96మందిని సెలెక్ట్ చేసి కరీంనగర్ రేకుర్తి ఐ హాస్పిటల్ కి మొదటి దశలో 35 మందిని ఉచిత బస్సు సౌకర్యం, వసతి సదుపాయంతో పంపించారు. ఇందులో భాగంగా ఆపరేషన్ కి వెళ్లే వారికి పండ్లని ఇచ్చారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో అతి తక్కువ ధరలో సిటీ స్కాన్, ఎమ్మారై సదుపాయం ఉందని, అవసరం ఉన్నవారు వినియోగించుకోవాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జగిత్యాల అధ్యక్షులు తాటిపాముల వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి వడ్లగడ్డ శంకర్, కోశాధికారి గుండేటి గంగాధర్, మాజీ అధ్యక్షులు డా:తాటిపాముల సురేష్ కుమార్, శ్రీరాముల సుదర్శన్, రీజినల్ చైర్ పర్సన్ శివ శ్రీనివాస్, జోనల్ చైర్ పర్సన్ కాటిపెల్లి గంగారెడ్డి, లయన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు పై అవగాహన

**సూర్య, కోరుట్ల టౌన్**



కోరుట్ల మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణం లోని రష్మీధర్ తేజ బిఎడ్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు ఓటు హక్కు పై అవగా హన కార్యక్రమం నిర్వహించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో విద్యార్థులు ఒత్తిడికి, ప్రలోభాలకు ప్రభావితం కావడాన్ని సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, హేమంత్,మున్సిపల్ సిబ్బంది కళాశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్

**సూర్య - కథలాపూర్**



మండలంలోని దులూరు, తక్కల్లపల్లి, బొమ్మెన గ్రామాల లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు సందర్శించారు. మౌలిక వసతులు, కొనుగోలు రవాణా, పుస్తక నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన వెంట డిటీసీఎస్ శ్రీనివాస్, ఏ పి ఎం నరహరి, సిసిలు విజయ నిర్మల వివోలు స్వప్న, శ్రీకాంత్, స్వప్న, కమిటి సభ్యులు, రైతులు తదితరులు ఉన్నారు.

## పెరుక సంఘం ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్

**:సూర్య మేడిపల్లి**



మండలంలోని వల్లంపల్లి గ్రామంలో శుక్రవారం రోజు పేరుకసంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఫంక్షన్ హాల్ ను వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి,బీమారం మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లు ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి లు,ప్రధాన కార్యదర్శి శ్రీపతి దామోదర్,యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సాయిని గంగారెడ్డి,అధికార ప్రతినిధి చేపూరి నాగరాజు,జనరల్ కార్యదర్శి ధనుశెట్టి రాజన్న,గ్రామ శాఖ ప్రెసిడెంట్ ఓడ్డే రాంరెడ్డి,గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచితాలు కాదు చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కావాలి

**- బీసీ మహిళ సంక్షేమ సంఘం డిమాండ్**

**సూర్య జగిత్యాల**



దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ప్రజలకు ఉచితాలు ఇవ్వడం కాదు, చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు కు చట్టం చేస్తామని హామి ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు గంగం జలజ కోరారు. గురువారం జగిత్యాల పోచమ్మ వాడ లోని బీసీ సంఘం కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం మహిళ పట్టణ అధ్యక్షురాలు మొగులోజు విజయ అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ దేశంలోని 70 కోట్ల మంది బీసీల ఆకాంక్షలను ప్రతి జాతీయ పార్టీ పరిగణనలోకి తీసుకొని వారి మ్యానిఫెస్టోలో చేర్చాలని కోరారు. బీజేపీ ఎన్నికల మ్యానిఫెస్టోలో బీసీ ల ఊసే ఎత్తక పోవడం ఆ పార్టీకి బిసిలపై ఉన్న వ్యతిరేక వైఖరికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టోలో బీసీలకు చట్ట సభల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించే డిమాండ్ చేర్చక పోతే ఆ పార్టీ కూడా బీసీలకు వ్యతిరేకమని భావించాల్సి వస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీ కి కూడా తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. కరీంనగర్ జిల్లాలోనీ బీసీ ఆల్ ఇండియా సేవా సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ గా చెప్పుకునే వ్యక్తి బీసీ ఉద్యమకారులను కించపరిచే విధంగా మాట్లాడడం మానుకోవాలని లేనిపక్షంలో బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బీసీ మహిళ సంక్షేమ సంఘం నాయకులు గాలి పెల్లి పద్మ , బొమ్మ కంటి పావని, తోగుర్తి నందిని తదితరులు పాల్గొన్నారు.

## హెూం ఓటింగ్ పై శిక్షణ నిర్వహించిన ఆర్డిఓ హనుమానాయక్

**సూర్య మంథని**

హెూమ్ ఓటింగ్ రోజు పాటించాల్సిన నిబంధనలపై పోలింగ్ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని పెద్దపల్లి పార్లమెం టరీ నియోజకవర్గం మంథని శాసనసభ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి వి. హనుమా నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్.డి.ఓ. కార్యాలయం, మంథని లో పోలింగ్ అధికారులకు హెూం ఓటింగ్ పై శిక్షాణ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి వి. హనుమా నాయక్ మాట్లాడుతూ, అర్హులైన 85 సంవత్సరాలు పై బడిన సీనియర్ సిటిజన్స్ మరియు పి.డబ్ల్యు.డి. గా ఆప్లైన్ లో మార్క్ చేయబడిన ఓటర్లు ఈ నెల 23 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎలక్షన్ కమీషన్ వారి ఆదేశాల క్రమము మే 3, 2024




నుండి మే 6, 2024 వరకు మొదటి విడత హెూం ఓటింగ్ కార్యక్రమము జరుపబడుతుందని మరియు ఇట్టి హెూం ఓటింగ్ కార్యక్రమము యొక్క నిర్వహణలో బాగంగా పోలిఙ్ అధికారులు ఎన్నికల కమీషన్ నిబంధనలు, మార్గదర్శకాలపై సంపూర్ణ అవగా హన కలిగి ఉండాలని సూచించారు. దరఖాస్తులు వచ్చిన ప్రకారంగా, హెూం ఓటింగ్ టీం లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతీ టీం లో పోలింగ్ అధికారులు, పోలీసు సిబ్బంది, మైక్రో అబ్జర్వర్, వీడియో గ్రాఫర్ ఉంటారని, తద్వారా టీం లవారిగా రూట్ మ్యాప్ ను అనుసరించి హెూం ఓటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హెూం ఓటింగ్ ప్రక్రియలో బాగంగా, ప్రతీ టీం వారికి కేటాయించిన ఓటర్ల యొక్క జాబితాను అనుసరించి ఎలక్షన్ కమీషన్ ఇచ్చిన మార్గదర్శకాలను పాటించి విజయవంతం చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమము లో మంథని తహసిల్దార్ డి. రాజయ్య, హెూం ఓటింగ్ నోడల్ అధికారి కే. రవి కుమార్, తహసిల్దార్ మల్హర్ రావు, పోలింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు మరియు ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

**- తహసిల్దార్ జాహేద్ పాష.**





**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ జాహేద్ పాషా సూచించారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని చిన్న రాతు పల్లి గ్రామంలో ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించి ప్రతి ఒక్కరం ఓటు హక్కును వినియోగించుకుం టామని వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో సమర్థవంతమైన నాయకుడికి ఓటు వేసి గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ ధీరజ్, ఆర్ ఐ ఉదయశ్రీ, సీనియర్ అసిస్టెంట్ చంద్రకళ, జూనియర్ అసిస్టెంట్లు, సిబ్బంది మహేష్ ,రాజు, అన్వర్ ,విష్ణు ,స్వామి, గ్రామ బిఎల్వో లు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఇరుగురాల క్రిష్ణయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పెద్దపల్లి జిల్లా పెంచికలపేట గ్రామానికి చెందిన ఇరుగురాల క్రిష్టయ్యను నియమిస్తూ జాతీయ రాష్ట్ర కమిటీ నాయకులు నియామక పత్రం అందజేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం విస్తృతస్థాయి సమావేశంలో జాతీయ కమిటీ అధ్యక్షులు ఎస్ వరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్ సూచన మేరకు ఇరుగురాల కృష్ణయ్యను రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమిస్తూ జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు నియామక పత్రం అందజేశారు. ఇరుగురాల క్రిష్టయ్య గత 20 సంవత్సరాలుగా సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ లో క్రియాశీలక పదవులను, అదే విధంగా అంబేద్కర్ యువజన సంఘాలలో వివిధ హెూదాల్లో పనిచేశారు. ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ గా కొనసాగుతున్నారు. తన నియామకానికి సహకరించిన, జాతీయ రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, కలవల రామచంద్రం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేష్ , కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, జేరిపోతుల మహేందర్, జిల్లా ఇన్చార్జి, వంతల సంపత్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పార్లమెంట్ ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రజలకు చేసింది శూన్యం

**బిజెపి పార్టీకి రాజీనామా చేసిన బూడిద తిరుపతి - పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ**

**సూర్య మంథని**



పెద్దపల్లి పార్లమెంటు ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రజలకు చేసింది చేసేది ఏమీ లేదని అంతా శూన్యమని ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పట్టించి కూని చేస్తున్నారని, ధన సౌమ్యంగా మారుస్తున్నారని స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేస్తున్న బూడిద తిరుపతి ఆరోపించారు. శుక్రవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రజలకు చేసింది శూన్యమని ఆయన ఆరోపించారు ఈ విలేకరుల సమావేశంలో ఇరుగురాల ప్రసాద్, భీమనపల్లి సురేందర్, గుడ్ల గురువేష్, మహమ్మద్ సర్వర్, మంథని సాగర్ లు పాల్గొన్నారు.

## ఇటుక బట్టీల యాజమన్యం పై చర్యలు తీసుకోవాలి

**- సి పి ఎం ఏరియా కార్యదర్శి సీపెల్లి రవీందర్**

**సూర్య-పెద్దపల్లి టౌన్02:**



సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కార్మికశాఖ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం సి పి ఎం పార్టీ ఏరియా కార్యదర్శి సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ. జిల్లాలో వున్న ఇటుక బట్టీల యాజమాన్యం కనీస భద్రత చర్యలు తీసుకవడం లేదని అన్నారు. రాఘవాపూర్, రంగాపూర్ గ్రామ పరిధిలో ఇటుక బట్టిలు వద్ద బుడిద నిల్వ ఉంచడం జరిగిందని, రోడ్లపైన ప్రయాణం చేసే వాహన దారులకు గాలి ద్వార బుడిద వాహనాలపైకి వచ్చి ప్రమాదం చనిపోతున్నారని అన్నారు. ఇటుక బట్టీల వద్ద పనిచేసి కార్మికులకు సౌకరాలు లేవు.తీవ్రమైన ఎండకు ఎండడు పనిచేపిస్తున్నారు. మంచినీటి సౌకర్యం లేదు, ఇటుక బట్టిల పై విచారణ జరిపి ఇటుక బట్టీల యాజమాన్యం పై చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్ల సందీప్, సురేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వృద్ధురాలి ఆత్మహత్య

**సూర్య ఓదెల**

ఓదెల మండల కేంద్రంలో చింతం లక్ష్మి వయసు 74 గల వృద్ధురాలు శుక్రవారం రోజు ఉదయం ఊరి బయట ఉన్న వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. గత కొంతకాలంగా ఆరోగ్యం బాగా లేకపోవడంతో వేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నట్టు భర్త చంద్రయ్య తెలిపారు. ఆమె బావిలో దూకడం గమనించిన గ్రామస్తులు బయటకు తీసి కాపాడే ప్రయత్నం చేసిన లాభం లేకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఏఎస్ఐ లక్ష్మీ రాజ్యం గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కు పంపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చెర్మెన్ గా సబ్బు రాజకుమారి నియామకం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకీ సంబంధించిన అమ్మ ఆదర్శ పాఠశాల నూతన చెర్మెన్ గా సబ్బు రాజకుమారి సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ పెద్దపల్లి ఎమ్మెల్యే కాంపు ఆవరణలో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్గా ఎన్నికైన సబ్బు రాజకుమారి సతీష్ అభినందనలు తెలియజేస్తూ రానున్న రోజులలో కొత్తపల్లి పాఠశాలను అన్ని వసతులతో పూర్తిగా అభివృద్ధి చేయాలని వారు సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## అంబేద్కర్ నగర్లో పర్యటించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి

**సూర్య మంథని**



మంథని మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ నగర్ లో మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి పర్యటించారు. వార్డు సందర్శనలో భాగంగా స్థానికంగా ఉన్న ప్రజలతో కలియ తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంథని మున్సిపాలిటీ లోని అన్ని వార్డులను శుభ్రపరచటంలో కీలకంగా పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు ఎక్కువ సంఖ్య లో ఉన్న అంబేద్కర్ నగర్లో పారిశుద్ధ్యం పట్ల గత పాలకులు నిర్లక్ష్యం గా వ్యవహరించటం బాధాకరమని విచారం వ్యక్తంచేశారు.రెండు రోజుల్లో డ్రైనేజీలను శుభ్రం చేసి ప్రజలకు ఉన్న అసౌకర్యాలను తొలగించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగారపు కిష్టయ్య, బండారి ప్రసాద్, బొద్దెల్ల ఆనంద్, తదితరులతో పాటు వార్డు ప్రజలు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు .

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా పర్యవేక్షించాలి

**-జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత**

**సూర్య, సెంటినరీ కాలనీ**



వేసవిలో నీటి ఎద్దడి లేకుండా స్థానిక అధికారులు, సిబ్బంది పర్యవేక్షించాలని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి ఆర్.ఎస్.ఆశాలత అన్నారు. వేసవి నీటి సదుపాయాల కల్పన దృష్ట్యా శుక్రవారం రామగిరి మండలం లోని లద్నాపూర్, నాగేపల్లి గ్రామాలలో ఆమె ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఆర్ అండ్ బీ రోడ్ విస్తరణ లో జరిగిన వాటర్ పైప్ లైన్ లీకేజీ లను వెంటనే మరమత్తులు చేయాలని ఆర్ అండ్ బీ డీ.ఈ ని కోరారు. వేసవి వడగాలుల దృష్ట్యా ప్రతి గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేయాలని సూచించారు. డీపీఓ వెంట రామగిరి మండల ఎంపీఓ మోతే.సమ్మిరెడ్డి, కార్యదర్శులు పోచం, గొర్రె.సంతోష్ పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి యు సి మహాసభను విజయవంతం చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



గోదావరిఖని బృందావన్ గార్డెన్ లో సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీన నిర్వహించే ఐ ఎన్ టి యు సి మహాసభను విజయవంతం చేయాలనీ ఆర్జీ-3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, విశిష్టత ముఖ్య అతిథి ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి, మరియు ఈ ప్రాంతానికి సంబంధించిన ఆరుగురు ఎమ్మెల్యేలు హాజరవుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా బలపరిచినటువంటి వంశీకృష్ణ ను భారీ మెజార్టీతో గెలిపించడం కొరకు మహాసభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు గడ్డం తిరుపతి యాదవ్, బ్రాంచ్ సెక్రటరీ సమ్మయ్య, ఆఫీస్ సెక్రటరీ డి.మంగయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ పీవీ గౌడ్, పిట్ కార్యదర్శులు వెంకటస్వామి, రామిళ్ళ మనోహర్, కనపర్తి నరసింహ చారి, నాయకులు రాజకుమార్, బుచ్చయ్య, ఎండి.జుబేర్ మరియు సర్వాన్ పాల్గొన్నారు.

# ఉపజ్ఞ హోమ్స్‌లో అక్రమ నిర్మాణాలపై అధికారుల విచారణ

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ గ్రామంలో గల ఉపజ్ఞ హోమ్స్ పేరుతో అక్రమ నిర్మాణాలపై అధికారులు విచారణ చేపట్టడం జరిగింది.వీటిపైన 11/03/2024 న సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది.దీనిపై కలెక్టర్ అధికారులను మోకా ఎంక్వైరీ కి ఆదేశించడం జరిగింది. దానిలో భాగంగా అధికారులు శుక్రవారం తనిఖీలు చేపట్టగా ఉపజ్ఞ హోమ్స్ లో పార్కు ప్లేసులో 9 డూప్లెక్స్ నిర్మాణాలను ఎలాంటి అనుమతులు లేవని గుర్తించడం జరిగింది అపార్ట్మెంట్ కింద సెల్లార్లో పార్కింగ్ స్థలంలో డబుల్ బెడ్ రూమ్ మూడు ఇండ్లు నిబంధనలకు విరుద్ధంగా కట్టినారు వాటిని కూడా తనిఖీ చేసినారు.అలాగే 690 ఎస్ ఆర్ ఎస్ పి స్థలంలో ఏడు డూప్లెక్స్ నిర్మాణాలు చేపట్టడం జరిగింది. హోమ్స్ మెయిన్ గేటు ఎదురుగా అబ్రెడ్డి కుంట మత్తడి మీదనే ఎదురుగా మెయిన్ గేటు నిర్మాణం జరిగింది దాని ప్రహరీ గోడ కూడా





కుంట శిఖం ఆనుకొని నిర్మించినారు. వీటన్నిటిని అధికారులు గుర్తించినారు .వాటికి సంబంధించినటువంటి డాక్యుమెంట్లు చూడగా ఎక్కడ కూడా అప్రూవ్డ్ లేఅవుట్ అని లేదు. 15/03/2024 లో సమాచార హక్కు చట్టం ద్వారా అడగగా ఎలాంటి పర్మిషన్స్ మేము ఇవ్వలేదని గ్రామ పంచాయతీ నుంచి సమాధానం ఇవ్వడం జరిగింది.ఇది చూసిన అధికారులు మరి అక్కడున్నటువంటి గ్రామపంచాయతీ కార్యాలయం పర్మిషన్ స్టాంపు సంతకాలు ఎవరిచ్చారు ఎలా వచ్చాయని కార్యదర్శిని వివరణ కోరారు. అతను ఏమి సమాధానం చెప్పలేకపోయాడు. దీనిపై పూర్తి సమాచారం కావాలని అధికారులు కార్యదర్శిని ఆదేశించారు. వీటన్నిటి పైన సమగ్ర విచారణ జరిపి నివేదిక తయారు చేసి కలెక్టర్ కి తెలియపరుస్తామని డిఎల్పిఓ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బోయిని తిరుపతి, సిపిఐ నాయకులు గ్రామస్తులు మాచర్ల అంజయ్య, కిన్నెరసారయ్య ,సంగుపట్ల మల్లేశం, హోమ్స్ లో ఉన్నటువంటి బాధితులు పాల్గొనడం జరిగింది.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

**- నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్**



**సూర్య-గోదావరిఖని:**

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఇక్కడి సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కళాశాల, ఆర్ఎఫ్ సిఎల్ కర్మాగారం ప్రాంగణాల్లో వేర్వేరుగా స్వీప్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం), ఓటర్ వెరిఫైబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్ (వీవీప్యాట్) యొక్క ప్రాముఖ్యత, భారత ఎన్నికల సంఘం పార్లమెంట్ ఎన్నికల కోసం చేస్తున్న సన్నాహాలు ఇతరాత్ర విషయాలను వెల్లడించారు. కులం, మతం, వర్గం, జాతి, భాష ప్రలోభాలకు, ఒత్తిడులకు లోను కాకుండా నిర్భయంగా, నిజాయితీగా ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీకాంత్ ప్రతి ఎన్నికల్లో తాము నిర్భయంగా ఓటు వేయడంతో పాటు తమ తల్లిదండ్రులను, గురువులను, బంధుమిత్రులను ఓటు హక్కు వినియోగించుకునేలా అభ్యర్థిస్తామని వైద్య కళాశాల విద్యార్థినీలతో పాటు ఆర్ఎఫ్ సిఎల్ ఉద్యోగులు, కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు.

# గెలుపే లక్ష్యంగా పని చేయాలి.

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా**

**సూర్య కోనరావుపేట**



పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా అన్నారు.శుక్రవారం కోనరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కృషిచేయడం వల్లనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చామని అన్నారు.అదే పట్టుదలతో లోకసభ ఎన్నికల్లో పనిచేయాలని అన్నారు. నేడు వేములవాడ రాజశ్రీ గార్డెన్ లో జరగబోయే వేములవాడ నియోజకవర్గ స్థాయి పార్లమెంట్ సన్నాహక సమావేశానికి మండలంలోని నాయకులు కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసి దేవరకొండ నరసింహ చారి,ప్యాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి గొట్టే రుక్మిణి, జిల్లా నాయకులు చేపూరి గంగాధర్, కచ్చకాయల ఎల్లయ్య, చందనగిరి గోపాల్,పార్టీ మండల ఉపాధ్యక్షుడు వెంగలి వెంకన్న గౌడ్,యూత్ అధ్యక్షుడు బొర్ర రవీందర్,నాయకులు రాస రవీందర్ రెడ్డి,అతికం శ్రీనివాస్ గౌడ్,మూదం ప్రదీప్, మూదం సత్యం, కరెడ్ల రమేష్ రెడ్డి, మంగలి పెల్లి శంకర్, మోతుకు రవి, నాదెండ్ల భూమేష్,తిరుపతి,బొడ్డు రమేష్, రవీందర్, లింబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణమే ఇవ్వాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, వేతనాలు బడ్జెట్ వచ్చిన ఇవ్వకుండా అడ్డుకుంటున్న ప్రభుత్వ ఆసుపత్రి అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ కు కార్మికులు పిర్యాదు చేయడం జరిగింది. అనంతరం ఆసుపత్రి కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసి యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేస్తున్న సానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డు కార్మికులకు గత రెండు నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఇంకో వారం గడిస్తే వేతనాలు రాక మూడు నెలలు అవుతుందని అన్నారు. ఇంటి అద్దెలు చెల్లించలేకపోతున్నారు. ఇతర కిరాణ సరుకులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న రెండు నెలల వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. కార్మికుల వేతనాలకు సంబంధించిన బడ్జెట్ విడుదలైనా కార్మికులకు జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వ ఆసుపత్రి అధికారులు, కాంట్రాక్టర్ ఇవ్వకపోవడంలో ఆంతర్యం ఏమిటి? అని ప్రశ్నించారు. ఆసుపత్రి ఏవో అధికారి ఉద్దేశపూర్వకంగానే కార్మికుల వెతల దానిలో నుండి కమిషన్ ఆశించి బడ్జెట్ విడుదలైన కార్మికులకు వేతనాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. కార్మికుల వేతనాల గురించి ఏజిల్స్ సంస్థ సూపర్వైజర్లు మాట్లాడితే బడ్జెట్ విడుదలయింది, కానీ ఇవ్వలేకపోతున్నామని చెప్తున్నారుని అన్నారు.తక్షణమే కార్మికుల రెండు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, కార్మికుల వేతనాల కోసం విడుదలైన బడ్జెట్ను కార్మికులకు చెందకుండా అడ్డుకుంటున్న ప్రభుత్వ ఆసుపత్రి అధికారులు, ఏవో, ఇతర సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కార్మికులు యూనియన్ అధ్యక్షులు అరుణ్, కార్యదర్శి కళావతి, ఉపాధ్యక్షులు శారద, కార్మికులు రాజు ,అంజలి, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీ సీతారామచంద్ర కళ్యాణ బ్రహ్మోత్సవాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలు శుక్రవారం తో ముగిశాయి. శ్రీ రామనవమి నీ పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు, దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. అలాగే విశాఖ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గడ్డం సరోజన వివేక్ వెంకటస్వామి అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. స్థానాచార్యులు జగన్నాథచార్యులు ఆలయ పూజారులు వేణు మనోహర చర్యలు, శ్యాంసుందర చార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ వనమా రామచంద్రరావు, వర్కింగ్ చైర్మన్ గంట వెంకటరమణారెడ్డి, కార్యదర్శి ముప్పిడి రవీందర్, వైస్ చైర్మన్ కాటం సత్యం, తిప్పర్తి రవీందర్ రెడ్డి, కోరుకొప్పుల తులసి రామ్ గౌడ్, జాయింట్ సెక్రటరీ వేగోళపు సత్యనారాయణ గౌడ్, ఎం ఆర్ సి రెడ్డి, కోట రవీందర్ రెడ్డి ,యూనియన్ ప్రతినిధులు,మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎక్కువ శాతం కూలీలకు పని కల్పించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఎక్కువ శాతం కూలీలకు పని కల్పించాలని పెద్దపల్లి జిల్లా డీఆర్డీ ఏ పీడీ రవీందర్ రాథోడ్ అన్నా రు. కమాన్‌పూర్ మండల ఎంపిడి వో కార్యాలయంలో మంథని, మ0థని ముత్తార0 మరియు కమాన్ పూర్ మ0డలాల కు స0బ0ధి0చిన ఉపాధి హామీ సిబ్బ0ది మరియు క్షేత్రసహాయకుల తో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక సంఖ్యలో కూలీలకు పని కల్పించాలని, యావరేజ్ వేజ్, నర్సరీల నిర్వహణ విషయాలపై చర్చించారు. వేసవి లో కూలీలకు ఎండ వేడి నుంచి కాపాడేందుకు పూర్తి చర్యలు చేపట్టాలని అన్నారు. త్రాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలని కోరారు. ఈ సమావేశం లో ఏపీడీలు కొమ్మెర సత్యనారాయణ, కుమార్, హెచ్ ఆర్ రమేష్, అంబుడ్స్ మాన్ తిమ్మరాజు శరత్ కుమార్, ఎంపిడివో శ్రీనివాస్, మూడు మ0డలాల ఏపీవో, జేఈ, టిఎ, సివో, మండల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# కరీంనగర్ వ్యాప్తంగా వేరు వేరు ఘటనల్లో సరైన ఆధారాలు లేని 15,81,900 /- నగదు పట్టివేత

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా, ఎన్ని కల కోడ్ వెలువడి నందున అక్రమ డబ్బు, మద్యం సరఫరా అరికట్టేందుకు కరీంనగర్ లోని పలుచోట్ల పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో సరైన ఆధారాలులేని 15,81,900 రూపాయలను పట్టుకుని స్వాధీన పరుచుకున్నారు.కరీంనగర్ వన్ టౌన్ పరిధిలోని రాజీవ్ చౌక్ వద్ద దకరీంనగర్ దుర్గమ్మగడ్డకు చెందిన జనగం సుమన్ కళ్యాణ్ నుండి 7,00, 000 రూపాయలు....కరీంనగర్ టూ టౌన్ పరిధిలోని గీతాభవన్ చౌరస్తా వద్ద మానకొండూర్ కి చెందిన నెల్లి భాస్కర్ నుండి 1,11,900 రూపాయలు, ఐబీ చౌరస్తా వద్ద, కరీంనగర్ కోతిరాంపూర్ కు చెందిన కొల ప్రదీప్ కుమార్ నుండి 6,81,900. రూపాయలు,... కరీంనగర్ త్రీ టౌన్ పరిధిలోని నిర్వహించిన తనిఖీల్లో కట్టారాంపూర్ కి చెందిన గాండ్ల సురేష్ నుండి 2,00,000 రూపాయలను స్వాధీన పరుచుకుని తదుపరి ప్రక్రియకు సంబంధిత అధికారుల వద్దకు పంపించామని మూడు పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు జె సరిలాల్, విజయ్ కుమార్, జాన్ రెడ్డి లు తెలిపారు.

# చొప్పదండి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పూజలు

**: 24 గంటలు అందుబాటులో ఉంటా -ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య, చొప్పదండి**



మండల కేంద్రంలోని చొప్పదండి శాసన సభ నియోజకవర్గ క్యాంపు కార్యాల యంలో ఏకాదశి పర్వదినం సందర్భం గా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సతీస మేతంగా పూజాది కార్యక్ర మాలు నిర్వహించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలోకి అడుగు పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్యాంపు కార్యాలయం కేంద్రంగా చొప్పదండి నియోజకవర్గ ప్రజల సమస్యలే పరిష్కారంగా పనిచేస్తాననని తెలిపారు.24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎవరికి ఏ సమస్య వచ్చిన మధ్యవర్తిత్వం లేకుండా కార్యాలయానికి వచ్చి నేరుగా తననే సంప్రదించాలని, వాటి పరిష్కార మార్గాల కోసం తన శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ,డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్ లు కొట్టె అశోక్, పెరుమాళ్ళ మానస గంగయ్య గౌడ్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పురం రాజేశం,ప్యాక్స్ వైస్ చైర్మన్ ముద్దం మహేష్ గౌడ్,మునిగాల సుధాకర్ గౌడ్, సంబోజి సునీల్, గుర్రం రమేష్ గౌడ్, మావురం రాములు, నిజానపురం చందు,మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# చొప్పదండి ఎమ్మెల్యే వాహనం తనిఖీ

**సూర్య బోయినపలి**



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ నిర్వహణ అమల్లోకి రావడంతో బోయినపల్లి మండల పోలీసు అధికారులు విస్తృత వాహన తనిఖీలు నిర్వహిస్తున్నా రు. ఇందులో భాగంగా శుక్రవారం మండలంలోని కొదురుపాక చెక్ పోస్ట్ వద్ద చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం వాహనాన్ని తనిఖీ చేసారు. ఈ మేరకు ఎమ్మెల్యే పోలీసుల తనిఖీలకు పూర్తిగా సహకరించారు.

# అభివృద్ధి పనులకు మోక్షమెన్నాడో..?

**- ఆగిపోయిన పలు అభివృద్ధి పనులు - సమస్యల వలయంలో గ్రామాలు**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

గత ప్రభుత్వ కాలంలో అభివృద్ధి పనులు వేగంగా జరిగినప్పటికీ ప్రస్తుతం అదే తీరున అభివృద్ధి పనులు సాగేనా అంటూ పలు గ్రామాల ప్రజలు ఆయా గ్రామాల్లో నిలిచిపోయిన పనులను తలుచుకొని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరిన తొలి రోజుల్లోనే అభివృద్ధి, సంక్షేమ పనుల్లో ఎక్కడ రాజీపడబోమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేసినప్పటికీ గతంలో మంజూరైన పనులు ఇంకా మొదలు కాకపోవ డంతో ఆయా గ్రామాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎల్లారెడ్డిపేట ఉమ్మడి మండలంలో పలు బీటీ రోడ్డు నిర్మాణ పనులు మంజూరైన పనులు ఇలా ఉన్నాయి. ఎల్లారెడ్డిపేట-



బండలింగంపల్లి రూ. 79.80 లక్షలు, పదిర - ఆవునూరు రూ. 62.72 లక్షలు, బాకుర్ పల్లి - తిమ్మాపూర్ కు రూ. 1కోటి 31లక్షలు , గుండారం నుండి మద్దిమల్ల రూ. 1కోటి 43 లక్షలు, గర్జనపల్లి- సీతారాం నాయక్ తండ 61.54 లక్షలు మంజూరు కాగా సదరు రోడ్డు నిర్మాణ పనులు ఇప్పటికీ ప్రారంభం కాకపోవ డంతో అభివృద్ధి పనులు సాగేనా అంటూ అను మానం వ్యక్తం చేస్తున్నారు. అలాగే పోతిరెడ్డిపల్లి బ్రిడ్జి నిర్మాణ పనుల కోసం రూ. 92.19 లక్షలు, గుంటపల్లి చెరువు తండాలోని బ్రిడ్జి నిర్మాణ పనుల కోసం రూ. 84 లక్షలు మంజూరు కాగా సదరు పనులు ఇప్పటివరకు మొదలు కాలేదు. తమ గ్రామాల్లో మంజూరైన అభివృద్ధి పనులను వెంటనే మొదలు పెట్టాలని తమ గ్రామంలో రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని రాకపోకలకు చాలా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు కోరారు. దీనిపై డీ. ఈ శ్రీనివాస్ ను వివరణ కోరగా పనులు చేయాల్సిన కాంట్రాక్టర్లకు నిబంధనలు మేరకు నోటీసులు జారీ చేశామని తెలిపారు.

## బండి సంజయ్ తరపున నామినేషన్ దాఖలు లో పాల్గొన్న ప్రతాప రామకృష్ణ

**సూర్య, వేములవాడ**



కరీంనగర్ పార్లమెంటు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బండి సంజయ్ తరపున బిజెపి నాయకుడు బండ రమణారెడ్డి శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఒక సెట్ నామినేషన్ పత్రాలను అందజేశారు. కలెక్టర్ ఛాంబర్ లోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఆయన అందించారు. రమణారెడ్డి వెంట రాజన్న సిరిసిల్ల జిల్లా భాజపా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ,మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బిజెపి నాయకులు గంగాడి కృష్ణారెడ్డి, డి.శంకర్ ఉన్నారు. పోలీస్ అధికా రులు మూడంచెల భద్రతా వ్యవస్థను కట్టుదిట్టంగా ఏర్పాటు చేశారు. టౌన్ ఏసిపి నరేందర్ నేతృత్వంలో బందోబస్తు నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్,లక్ష్మి కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్,కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే చర్యలు తప్పవు

**- వేములవాడ రూరల్ తహశీల్దార్ : సుజాత**

**- అక్రమంగా మట్టిని రవాణా చేస్తున్న టిప్పర్ సీజ్ చేసిన రూరల్ తహశీల్దార్**

**సూర్య,వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ మండలంలోని అనుపురం ముంపు గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న టీఎస్ 12 యుడి 3062 నంబర్ గల టిప్పర్ ను స్వాధీనం చేసుకొని,రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు రూరల్ తహశీల్దార్ సుజాత వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక, మట్టిని తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ సుజాత హెచ్చరించారు.

## ఘనంగా శ్రీ వేంకటేశ్వర స్వామి శ్రీదేవి భూదేవి శోభాయాత్ర

**నూకలమర్రి శ్రీ హనుమాన్ భక్త మండలి అధ్వర్యంలో ఘనంగా వేడుకల నిర్వహణ ఏర్పాట్లు**



**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ మండలంలోని నూకలమర్రి గ్రామంలో శనివారం నిర్వహించనున్న శ్రీ వేంకటేశ్వర స్వామి శ్రీదేవి భూదేవి సహిత కళ్యాణోత్సవ వేడుకలను పురస్కరించుకొని శ్రీ హనుమాన్ భక్తమండలి అధ్వర్యంలో ఉత్సవ మూర్తుల విగ్రహాలను గ్రామ వీధుల్లో శోభాయాత్రను నిర్వహించగా గ్రామంలోని వాడవాడలా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఈ సందర్భంగా మహిళలు ఉత్సవ మూర్తుల విగ్రహాలకు మంగళ హారతులతో ఆహ్వానం పలికి, భక్తిశ్రద్ధలతో కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ హనుమాన్ భక్త మండలి మాలధారణ భక్తులు పాల్గొని శనివారం జరిగే స్వామివారి కళ్యాణానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరు కావాలని కోరారు.

## రాజన్న సేవలో కరీంనగర్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు అశ్విని పాండే

**4 సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,ప్రసిద్ధ శైవక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని శుక్రవారం కరీంనగర్ నియోజకవర్గం ఎన్ని కల వ్యయపరిశీలకులు అశ్విని పాండే దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేయగా,ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు స్వామివారి శేష వస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదం అందజేశారు.వారివెంట ఆలయ పర్యవేక్షకులు నాగుల మహేష్ గౌడ్, ఆలయ ఇన్స్పెక్టర్ సంకెపల్లి పవన్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, ఆలయ సిబ్బంది ఉన్నారు.

## గౌడ గ్రామ సంఘం నూతన కమిటీ

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం స్తంభంపల్లి గ్రామంలోని గౌడ సంఘం ఆధ్వ ర్యంలో శుక్రవారం నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది . అధ్యక్షులు గా పులి లక్ష్మణ్ గౌడ్, ఉపాధ్యక్షులు చేపూరి శ్రీనివాస్ గౌడ్, ప్రదాన కార్యదర్శి బొంగాని పర్శరాములు గౌడ్, సలహాదారు పులి లక్ష్మిపతి గౌడ్ , సలహాదారు కాసారపు మల్లేశం గౌడ్, కొశాదికారి బొంగాని అశోక్ గౌడ్, కార్యవర్గ సభ్యులు గా బొంగాని అంజయ్య గౌడ్, పులి అంజయ్య గౌడ్, బుర్ర రాజయెల్లయ్య, బొంగాని బాలయ్య గౌడ్, పులి భూమయ్య గౌడ్, గడ్డం రాజేశం గౌడ్. ఈ సందర్భంగా బోయినపల్లి మండల గౌడ సంఘం అధ్యక్షులు బొంగాని అశోక్ గౌడ్ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## నేడే కాంగ్రెస్ పార్టీ వేములవాడ నియోజకవర్గస్థాయి సమావేశం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జిల్లాధ్యక్షులు : ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**



జరుగబోయే లోక్ సభ ఎన్నికల దృష్ట్యా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన బరిలో నిలవనున్న అభ్యర్థి ఎన్నికల ప్రచార కార్యక్రమం సన్నాహక సమావేశాల్లో భాగంగా వేములవాడ నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని నేటి శనివారం ఉ.10:00 గం.కు వేములవాడ పట్టణంలోని మల్లారం రోడ్డులో గల రాజశ్రీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించబడునని,కావున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జిల్లాధ్యక్షులు ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

## ట్యాంకు ఎక్కి న్యాయం చేయాలంటూ వ్యక్తి నిరసన.

**సూర్య,ఇల్లంతకుంట**



మండలంలోని వెల్జిపూర్ గ్రామానికి చెందిన మూల లక్ష్మారెడ్డి అనే వ్యక్తి ఓవర్ హెడ్ ట్యాంకు ఎక్కి శుక్రవారం నిరసన తెలిపాడు. లక్ష్మారెడ్డి కి వున్న వ్యవసాయ భూమి తన ప్రమేయం లేకుండా ఇతర వ్యక్తులకు తహసీల్దార్ రిజిస్ట్రేషన్ చేసేందుకు యత్నాలు జరుగుతున్నాయని, గతంలో ఆ భూమిపై కోర్టు కేసు ఉందని, అలాగే తన ప్రమేయం లేకుండా ఇతరులకు ఏ విధంగా రిజిస్ట్రేషన్ ఎలా చేస్తాడో డిమాండ్ చేస్తూ రహీంఖాన్ పేట గ్రామంలోని ఎర్రనర్సు పల్లెలోని ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. దీంతో అక్కడ ఉన్న స్థానికులు డయల్ 100 కు ఫోన్ చేయగా స్పందించిన ఇల్లంతకుంట పోలీస్లు చేరుకొని లక్ష్మారెడ్డి కి ఫోన్ ద్వారా మాట్లాడి ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసేందుకు కృషి చేస్తాననడం తో ట్యాంకు కిందికి దిగాడు.పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## రైతులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కొండ శంకరయ్య మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికంగా ఉండటం వల్ల రైతుల దాహం తీర్చడానికి నా వంతు సహాయంగా మజ్జిగ ప్యాకెట్లు అందజేయడం జరిగిందని తెలిపారు. రైతులు కొండ శంకరయ్య కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు యువకులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

**- పట్టణ ప్రజలు సహకరించాలి - పట్టణ సెస్ ఏ ఈ : వి. సిద్ధార్థ**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో నేటి శనివారం రోజున విద్యుత్ మరమ్మతుల కారణంగా వేములవాడ పట్టణంలోని సంజీవయ్య నగర్,రామ్ మందిర్ వీధి,టీటీడీ,సినిమా టాకీస్ రోడ్,జాతర గ్రౌండ్ ఏరియాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని,కావున పట్టణ ప్రజలు సహకరించాలని వేములవాడ పట్టణ సెస్ ఏ.ఈ. వి.సిద్దార్థ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయునికి సన్మానం

**సూర్య బోయినపల్లి**



నర్సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఎం. లక్ష్మారెడ్డి స్కూల్ అసిస్టెంట్ పదవీ విరమణ సమావే శము జరిగినది. దీనికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రవణ్ కుమార్ అధ్యక్షత వహించారు. బోయిన్పల్లి మండలము నర్సింగాపూర్ పాఠశాలలో పదవి విరమణ సన్మాన సభలో తెలంగాణ రాష్ట్ర సర్వ శిక్ష అభియాన్ అసిస్టెంట్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గాజర్ల రమేష్. మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో తన గురువు గారైనటువంటి లక్ష్మారెడ్డి పదవి విరమణ సమావేశానికి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి రమేష్ మాట్లాడుతూ ముప్పై ఐదు ఏళ్ల సుదీర్ఘ సేవ అందరికీ మార్గదర్శకంగా ఉంటుందని తెలిపారు. మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షిత్, బన్నాజీ ,ఏ సీ జీ ఇ వెంకటేశ్వర్లు , స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బొల్గం శ్రీనివాస్, జిల్లాలోని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వివిధ సంఘాల నాయకులు, గసి కంటి శ్రీనివాస్, అనిల్ కుమార్ సదానందం,మొదలగు వారు పాల్గొన్నారు.

# ఔర్ ఏక్ ధక్కా ఇస్ బార్ పక్కా..

## -సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి పొన్నం

## - కెసిఆర్ వ్యాఖ్యలకు పొన్నం కౌంటర్

## - సిరిసిల్ల జిల్లా అభివృద్ధి బాధ్యత మాది



**సూర్య రాజన్న సిరిసిల్ల.**

పార్లమెంటు ఎన్నికల్లో కార్యకర్తలు గట్టిగా కృషి చేస్తే సిరిసిల్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ ఖాయమని రాష్ట్ర రహదారులు, భవనాలు మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల నియోజకవర్గ స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశానికి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో 275 పోలింగ్ బూత్ లకు గాను వందకు పైగా బూత్ లలో మెజారిటీ ఓట్లు సాధించామని, ఈసారి గట్టిగా కృషి చేస్తే సిరిసిల్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయం ఖాయం అన్నారు. ఔర్ ఏక్ దక్క ఇస్ బార్ పక్క అంటూ కార్యకర్తలను ఉత్సాహపరిచారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కూలిపోతుందని బిఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. దమ్ముంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టచ్ చేసి చూడు అంటూ సవాల్ విసిరారు. 10 సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉండి, ప్రజా సమస్యలపై పోరాడి తిరిగి అధికారంలోకి వచ్చామన్న ఆయన, అధికారం పోయిన మూడు నెలల్లోనే బిఆర్ఎస్ పార్టీ కుప్పకూలిపోతోందని వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అవినీతి,అరాచకాల నేపథ్యంలో పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆ పార్టీ అభ్యర్థులు విముఖత చూపిస్తున్నారని,పోటీ నుంచి తప్పుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోరే పార్టీ అన్న పొన్నం ప్రభాకర్, గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. పనికి ఆహార పథకం మొదలుకొని ఫీజు రీయింబర్స్మెంట, రైతులకు రుణమాఫీ, పేదలకు ఇల్ల స్థలాలు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని, ప్రస్తుతం కూడా తాము అధికారంలోకి వచ్చాక 6 గ్యారంటీల అమలుతో ముందుకు సాగుతున్నామన్నారు. ఆగస్టు నెలలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న ఆయన, వచ్చే పంట కాలంలో 500 రూపాయల అదనపు బోనస్ ను కూడా అందిస్తామన్నారు. కాంగ్రెస్ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలను కోరారు. తెలంగాణ రాష్ట్ర అప్పును 60 వేల కోట్ల నుండి 7 లక్షల కోట్లకు పెంచిన పాపం గత బిఆర్ఎస్ సర్కార్దేనన్న పొన్నం ప్రభాకర్,అప్పులు కాకుండా రాష్ట్రంలో జరిగిన పనులకు చెల్లించాల్సిన బిల్లులు 40 వేల కోట్లకు పైగా టిఆర్ఎస్ ప్రభుత్వం బకాయి పెట్టిందని విమర్శించారు. ప్రస్తుతం ఎంపీగా ఉన్న బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కరీంనగర్ కు చేసింది ఏమీ లేదన్న పొన్నం ప్రభాకర్ బండి సంజయ్ కేవలం అబద్ధాలు మాట్లాడుతూ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. ప్రసాదం పథకంలో భాగంగా నియోజకవర్గంలోని దేవస్థానాలకు కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలని బండి సంజయ్ ని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా టెక్స్టైల్ పార్కు వరంగల్ కు తరలిపోతుంటే ఆపలేని దద్దమ్మ బండి సంజయ్ అంటూ విమర్శించారు. బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ తన ఐదేళ్ల పదవి కాలంలో నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. ఆయన కనీసం తన నియోజకవర్గంలోని నాయకులను, కార్యకర్తలను కూడా గుర్తుపట్టలేదని ఎద్దేవా చేశారు. సిరిసిల్ల నేతన్నలకు 270 కోట్లకు పైగా బకాయిలు పెట్టిన కేటీఆర్ సిగ్గు లేకుండా నేతన్నల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డికి ఉత్తరాలు రాస్తున్నారని చురకలాంటించారు. నేత కార్మికులకు గతంలో కంటే ఎక్కువ పని ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని,వారిని ఆదుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని పొన్నం వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా చేసే బాధ్యత తమదేనని పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. పార్టీ కార్యకర్తలు నాయకులు తమ బూత్ స్థాయిలో కష్టపడి మెరుగైన ఫలితాలు రాబట్టాలన్న ఆయన, కష్టపడి మెజారిటీ ఓట్లు సాధించిన నాయకులకే ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు అవసరం అవుతాయని, అందుకోసం కాంగ్రెస్ పార్టీ ఎంపీలను గెలిపించుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలు, ప్రజలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యేలు ఆరేపల్లి మోహన్ లతోపాటు సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగుల సత్యనారాయణ, సంగీతం శ్రీనివాస్, గడ్డం నరసయ్య, చొప్పదండి ప్రకాష్, కాముని వనిత, వెలుమల స్వరూప,వైద్య శివప్రసాద్,మ్యాన ప్రసాద్ లతోపాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల తరువాత రుణమాఫీ చేస్తామంటే నమ్మేదెవరు?

## - కరీంనగర్ లో భారీ మెజారిటీతో గెలవబోతున్న

## - పొన్నం వ్యాఖ్యలు ముమ్మాటికీ కోర్టు ధిక్కరణే

## - బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అసెంబ్లీ ఎన్నికలకు ముందు క్వింటాలు వడ్లకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఈ లెక్కన ఒక్క ఎకరానికి సగటున 28 క్వింటాళ్ల వడ్లకు రూ.14 వేల చొప్పున బోనస్ ఇవ్వాలి. దీంతోపాటు తాలు, తరుగు, తేమతో పనిలేకుండా వడ్లు కొంటామని హామీ ఇచ్చినందున వెంటనే ఆ మేరకు వడ్లు కొనాలి. ఇవేవీ చేయకుండా ఎన్నికల తరువాత రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానంటే నమ్మేదెవరు?"అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు.శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కు చెందిన పలువురు తాజా మాజీ సర్పంచులతోపాటు ఆ పార్టీ నేతులు బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. వారందరికీ కాషాయ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కు చెందిన తాజా మాజీ సర్పంచులు బీజేపీలో చేరడం చాలా సంతోషంగా ఉంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో సర్పంచుల పరిస్థితి దారుణంగా మారింది. చేసిన పనులకు బిల్లులు రాక, నిధులివ్వకపోవడంతో సర్పంచులు చాలా మంది ఆత్మహత్య చేసుకున్నారు.. సర్పంచుల బాధలను ప్రపంచానికి తెలియజేసిన పార్టీ బీజేపీ. సర్పంచుల సమస్యలను పరిష్కరించాలని నేను స్వయంగా గత సీఎంకు, ప్రస్తుత సీఎంకు లేఖలు రాసిన. సర్పంచుల సమస్యలపై పోరాటం చేసిన అని అన్నారు.బీజేపీకి రూ.500 కోట్ల ఎలక్ట్రోరల్ బాండ్లు ఇస్తే లిక్కర్ స్కాం నిందితుడు శరత్ చంద్రారెడ్డి కి కోర్టు బెయిల్ ఇచ్చిందంటూ పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను మీడియా ప్రస్తావించగా గౌరవ న్యాయ స్థానాలపై కూడా అభాండాలు మోపడం నీచం. అధికారంలో ఉంటూ ఏది పడితే అది మాట్లాడతానంటే ప్రజలు సహించరు. ఇది ముమ్మాటికీ కోర్టు ఉల్లంఘనే. కోర్టుకు అవినీతిని ఆపాదించడం క్షమించరాని నేరం. కోర్టులపై, చట్టాలపై వాళ్లకు గౌరవం లేదు.. ఎంతో మంది కాంగ్రెస నేతలు కూడా జైలుకు వెళ్లి బెయిల్ తెచ్చుకున్నారు.. అంత మాత్రాన కోర్టుపై అవినీతి అభాండాలు వేస్తారా? దీనిపై పార్టీ నాయకత్వంతో చర్చించి న్యాయపరమైన పోరాటం చేస్తామని అన్నారు.



## ఈవీఎంలు, వీవీ ప్యాట్స్ ను అప్రమత్తంగా తరలించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## - ఈవీఎంలు, వీవీ ప్యాట్స్ ల పరిశీలన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఫస్ట్ రాండమైజేషన్లో భాగంగా కేటాయించిన ఈవీఎంలు, వీవీ ప్యాట్లను ఆయా నియోజకవర్గాల్లోని స్ట్రాంగ్ రూమ్ లకు అధికారులు అప్రమత్తంగా తరలించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. శుక్రవారం కరీంనగర్ లోని ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈవీఎంలు, వీవీ ప్యాట్ల తరలింపు ప్రక్రియను పరిశీలించారు. ఆయా రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పకడ్బందీగా వెరిఫై చేయాలని జిల్లా కలెక్టర్ అధికారుల కు సూచించారు. ఎక్కడ ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని, అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. తగిన భద్రత మధ్య స్ట్రాంగ్ రూమ్ లకు తరలించాలని తెలిపారు. పలు వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్ హుజురాబాద్ ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు, ఆయా రాజకీయ పార్టీల నేతలు సత్యనేని శ్రీనివాస్, మడుపు మోహన్, కళ్యాడపు ఆగయ్య, బర్కత్ అలీ, మిల్కూరీ వాసుదేవ రెడ్డి, తహసీల్దార్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించాలి

## - కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా

**సూర్య జగిత్యాల**



అర్హత గల ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చైతన్యం తీసుకురావాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శుక్రవారం ఐ డి వో సి కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల అధికారులతో స్వీప్ కార్యక్రమాల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటింగ్ శాతం ఎక్కడ అయితే తక్కువగా ఉందో ఆయా ప్రాంతాలలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించి ఓటు శాతం పెంచాలని, ఎక్కువగా పోలింగ్ శాతం ఉందో అక్కడ మెయింటైన్ చేయాలని అన్నారు. లోకసభ ఎన్నికల నేపథ్యంలో ఓటింగ్ శాతం పెంచే దిశగా వివిధ శాఖల ద్వారా స్వీప్ కార్యక్రమాలను ఈ నెల 20 నుండి వచ్చే నెల 11 వరకు రోజువారీ కార్యక్రమాలను ప్రణాళికలతో నిర్వహించాలని అన్నారు. వేసవి కాలం దృష్ట్యా విద్యా సంస్థలకు సెలవులు ఉన్నందున యువత తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా కార్యక్రమాలను రూపొందించి విస్తృత పరచాలని అన్నారు. మే 13 జరిగే లోకసభ పోలింగ్ కేంద్రాలలో కనీస మాలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. వేసవి కాలం దృష్ట్యా త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు పి.రాంబాబు, దివాకర, ఆర్డీఓ పి.మధుసూదన్, స్వీప్ నోడల్ అధికారి మదన్ మోహన్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ లక్ష్మీనారాయణ, జిల్లా అధికారులు, స్వీప్ కమిటీ సభ్యులు,పాల్గొన్నారు.

## ఎన్నికల వ్యయ ఫిర్యాదులు, సలహాల కోసం పరిశీలకులను సంప్రదించండి

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల వ్యయ ఫిర్యాదులు సూచనలు, సలహాల కోసం ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల వ్యయ పరిశీలకులను సంప్రదించ వచ్చుని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు .ఎన్నికల వ్యయ పరిశీలకులు అశ్వినీ కుమార్ పాండే మొబైల్ నంబర్ 9032659531కు ఎన్నికల వ్యయానికి సంబంధించిన సంబంధిత అంశాలపై ఫిర్యాదులు చేయవచ్చుని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు పరిశీలకులు జిల్లాలోనే ఉండి ఎన్నికల వ్యయానికి సంబంధించిన అన్ని అంశాలను పరిశీలిస్తారని తెలిపారు. ఏదైనా ఫిర్యాదులు ఉంటే ఆయన దృష్టికి తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని ఎన్నికల వ్యయ పరిశీలకులు అశ్వినీ కుమార్ పాండే శుక్రవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై జిల్లా కలెక్టర్ తో చర్చించారు.

# మిషన్ లైఫ్‌స్టైల్ పై అవగాహన పెంచాలి

**- జీఎం నరేంద్ర సుధాకరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



మిషన్ లైఫ్‌స్టైల్ పై అవగాహన పెంచాలని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు అన్నారు. జూన్-05 న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆయన జి.ఎం కార్యాలయంలో వివిధ గనుల, విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో ప్రపంచ పర్యావరణ దినోత్సవం-2024 పర్యావరణం కోసం మిషన్ లైఫ్‌స్టైల్ (లైఫ్) గురించి ఈవెంట్‌లు మరియు కార్యకలాపాలను నిర్వహించడం కోసం సంబంధించి బొగ్గు మంత్రిత్వ శాఖ వారి సౌజన్యంతో మరియు తెలంగాణా రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అనుసంధానంతో మిషన్ లైఫ్ (లైఫ్) లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ పై నెల రోజుల పాటు అవగాహన, ప్రచారాలను నిర్వహిస్తు ఉద్యోగులకు అవగాహన కల్పించడం, ఎం.ఓ.సి (మినిస్ట్రీ ఆఫ్ కోల్) సలహా ప్రకారం, ఏరియా స్థాయిలో అమలు చేయడానికి లైఫ్ కార్యకలాపాల షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను నిర్వహించడం, జీవితం పై అవగాహన తీసుకురావడం కోసం గనులు, విభాగాలు, కాలనీలలో సమావేశాలను నిర్వహించడం, సైకిల్ ర్యాలీలు నిర్వహించడం, శక్తి ని ఆదా చేయడం, నీటిని అదా చేయడం, ప్లాస్టిక్ వాడకం తగ్గించడం, సుస్థిరమైన ఆహార వ్యవస్థను స్వీకరించడం, స్వచ్చతా చర్యలు పాటించడం, ఆరోగ్య కరమైన జీవన శైలిని స్వీకరించడం, ఈ-వ్యర్థాల సేకరణ, అధీకృత రీసైక్లర్లు, క్విజ్/సెమినార్/వర్క్‌షాప్‌లు నిర్వహించడం పై ఆర్.జీ-3 ఏ.పి.ఏ ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఎన్.సుధాకర రావు అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. అలాగే మిషన్ లైఫ్‌స్టైల్ కార్యక్రమము ను విజయవంతం అయ్యే విధంగా చూడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం గుంజపడుగు రఘుపతి, ఫైనాన్స్ ఏజీఎం పోకూరి శ్రీనివాసులు, ఏరియా భద్రత అధికారి సి.హెచ్ వెంకటరమణ, ఎన్విరాన్మెంట్ డీజీఎం పి.రాజారెడ్డి, ఐఈడీ డీజీఎం కాళెపు చంద్ర శేఖర్, ఫారెస్ట్ డీజీఎం బానోత్ కర్ణ నాయక్, సిహెచ్ పి డీజీఎం కాశీ విశ్వేశ్వర రావు, అధికారులు పి.జనార్ధన రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ కనవేన ఐలయ్య ,ఉదయ్ భాస్కర్, దుప్ సింగ్, ఆర్. శ్రీనివాస్, పి.శరవణన్, కిషన్, టీ.నాగేశ్వరరావు తో పాటు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 138 వ మే-డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుందాం

**- 29 కార్మిక చట్టాల పునరుద్ధరణ కై బీజేపీ ని ఓడిద్దాం...!**

**- దేశాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజలను రక్షించుకుందాం...!!**

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి : కడారి రాములు**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని లేబర్ అడ్డా వద్ద వచ్చేనెల మే 01 న ,138 వ మే-డే దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకొని, జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి కడారి రాములు చేతులమీదుగా గోడ ప్రతిని శుక్రవారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ భాజపా 29 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిందని, మళ్ళీ కార్మిక చట్టాలను పునరుద్దరిం చుకోవడానికి, దేశాన్ని, రాజ్యాంగాన్ని,ప్రజలను రక్షించుకునే దిశగా భాజపా ను ఎంపీ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు తో పాటుగా ఏఐటియుసి నాయకులు ఎల్ల దేవరాజ్, నర్సయ్య, అంజయ్య, దేవరాజ్, మల్లేశం, తదితర నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణం

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణోత్సవం కొడిమ్యాల పట్టణ విశ్వబ్రాహ్మణ కర్రపని సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కర్రపని సంఘం మండల అధ్యక్షులు కంచర్ల రాజమౌళి, కొడిమ్యాల పట్టణ అధ్యక్షులు సత్తయ్య, సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ఆర్టీసీ ఇంచార్జీ డిఎం గా వెంకటేశ్వర్లు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ ఆర్టీసీ డిపో ఇంచార్జీ మేనేజర్ గా హుస్నాబాద్ మేనేజర్ వెంకటేశ్వర్లు ఆర్టీసీ అధికారులు నియమించారు. హుజురాబాద్ డిపో మేనేజర్ శ్రీకాంత్ ఏసీబీకి పట్టుబడిన నేపథ్యంలో ఆయనను రవాణాశాఖ అధికారులు సస్పెండ్ చేయగా ఆ స్థానంలో హుస్నాబాద్ డిఎం వెంకటేశ్వర్లుకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

## అక్రమ నిర్మాణాలను ఆపివేయాలని కమీషనర్ కు ఫిర్యాదు.

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలోని 12వ వార్డులో ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని కోరుతూ కాలనీవాసులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ పట్టణంలోని 12వ వార్డులో గల మార్కెట్ సమీపంలోని కుబేర బుక్ సెల్లర్ పక్క సందులో గల వీధిలో కొందరు వ్యక్తులు రోడ్డుకు ఎలాంటి సెట్ బ్యాక్ చేయకుండా నిర్మాణాలు చేపడుతున్నారని,ఇట్టి నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని కాలనీవాసులు కమిషనర్ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గూడేటి రెడ్డి సంఘం,మహేంద్ర సంఘం, గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీ పట్టుబడిన 5 లక్షలకు పైగా నగదు స్వాధీనం





**సూర్య వేములవాడ టౌన్**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీసు లు చెక్ పోస్ట్ ల వద్ద ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి పత్రాలు లేకుండా తీసుకువెళ్తున్న నగదును పోలీసులు వేములవాడ పట్టణ పరిధిలో పట్టుకున్నారు. సరైన పత్రాలు లేకుండా తీసుకువెళ్తున్న ఐదు లక్షల 67 వేల రూపాయలను పట్టుకున్నట్లు ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ టీం తో పాటు పోలీసులు మీడియాతో వెల్లడించారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున 50 వేలకు మించి నగదును బయటకు తీసుకు వెళ్ళరాదని సూచించారు. అత్యవసర వేళల్లో తీసుకు వెళ్లాల్సి వస్తే సరైన పత్రాలు ఉండాలని తెలిపారు.

## 2వ రోజు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి రెండవ రోజు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున కొప్పుల ఈశ్వర్, కాంగ్రెస్ పార్టీ తరపున గడ్డం వంశీ కృష్ణ తలా రెండు సెట్ లు, భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున కొంకటి లింగమూర్తి ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని, ఇప్పటి వరకు మొదటి, రెండు రోజులు కలుపుకొని ఏడుగురు అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేసినట్లు పేర్కొన్నారు.

## గురుకులం ఎంట్రన్స్ ఫలితాలలో విద్యార్థుల ప్రతిభ

**సూర్య, సెంటినరీ కాలనీ**



గురుకులం ఎంట్రన్స్ ఫలితాలలో కమాన్‌పూర్ మండ లం రాజాపూర్ మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ విద్యా ర్థులు ప్రతిభను చాటారు. 9 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయగా 9 మంది విద్యార్థులు 100 శాతం ప్రవేశం పొందడం జరిగింది. ఈ అత్యుత్తమ ఫలితాలు సాధించుటకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు చొప్పరి తిరుపతి, మేరుగు రాజమౌళి, కొరండ్ల సృజనలను, విద్యార్థులను కమాన్ పూర్ మండల విద్యాధికారి సురేంద్ర కుమార్ అభినందించారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పై డిఎస్పీ విచారణ

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్రావుపేట గ్రామానికి చెందిన మెరుగు కొమురయ్య ని ఈనెల 14 తేదీన గ్రామానికి అన్నపూర్ణ అనే మహిళా కులం పేరుతో దుషించినట్లు నమోదైన ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుపై డి ఎస్పీ రఘు చందర్ శుక్రవారం గ్రామంలో విచారణ చేపట్టారు. ఘటన జరిగిన సమయం లో అక్కడ ఉన్నవారిని పిలిపించి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని డి ఎస్పీ పేర్కొన్నారు. ఆయన వెంట సిఐ రాంనరసింహారెడ్డి, ఎస్ ఐ ఉమసాగర్ ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే హక్కు లేదు

**- బిఆర్ఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజలింగారెడ్డి**

**సూర్య, హుజురాబాద్**



అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిందని, హామీలు నెరవేర్చని ఆ పార్టీకి లోక్ సభ ఎన్నికల్లో మళ్లీ ఓటు అడిగే హక్కు లేదని బిఆర్ఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల రాజలింగారెడ్డి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ 420 మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను నిండా ముంచి గద్దె నెక్కిందని, అదో బడా ఝూటా పార్టీ అని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసత్య ప్రచారం చేసి గెలిచిందని, ఇప్పుడు ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని అన్నారు. ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్, ఐదు నెలలు గడిచినా వాటిని అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని, కాంగ్రెస్ అనతి కాలంలోనే ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందని అన్నారు. కాంగ్రెస్, రేవంత్ చెప్పిన అబద్దాలను ప్రజలు గమనించాలని, ఓటుతో బుద్ధి చెప్పేలా చైతన్యవంతులు కావాలని అన్నారు. మళ్లీ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మోసపోవద్దని ప్రజలకు సూచించారు. పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతుక కరీంనగర్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కు త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## ఎండాకాలం జర భద్రం

**- మండల వైద్యాధికారిని డాక్టర్ మౌనిక**

**- అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్ళవద్దు**

**సూర్య మల్యాల**



మల్యాల మండలంలోని నిప్పుల కుంపటిని తలపిస్తున్న ఎండ రోజురోజుకీ ఎండ తీవ్రత పెరుగుతుండటంతో ప్రజలు అస్వస్థత కు గురవుతున్నారు మల్యాల మండల విద్యాధికారిని ఎం డాక్టర్ మౌనిక అన్నారు ఈ సందర్భంగా ఎం డాక్టర్ మౌనిక మాట్లాడుతూ వేసవి కాలం దృష్టిలో పెట్టుకుని మండల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు ఎండ లో బయటకు వెళ్లి వచ్చిన వెంటనే చల్లని నీరు చల్లని పదార్థాలు తీసుకోకూడదని వెంటనే స్నానం చేయవద్దని అన్నారు పిల్లలను బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు చూడాలని సూచించారు ఎండలో వెళ్లిన అప్పుడు ఓవర్ ఎస్ పాకెట్లు నీటిలో కలుపుకొని తాగాలని సూచించారుఅత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్ళవద్దని ఎక్కువ మోతాదులో నీరు తాగాలని జాగ్రత్తలు పాటిస్తూ భద్రంగా ఉండాలని కోరారు వడదెబ్బతో అస్వస్థత కు గురైనట్టయితే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావాలని అన్నారు

## ఆరోగ్య క్రమశిక్షణ ఉంటే అవయవాలు భద్రం

**- నగర మేయర్ వై.సునీల్‌రావు - మెడికవర్ ఆధ్వర్యంలో వరల్డ్ లివర్ డే**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మనిషి ఆరోగ్య క్రమశిక్షణ పాటిస్తే అన్ని అవయవాలు భద్రంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవితం గడపడం సాధ్యపడుతుందని నగర మేయర్ వై.సునీల్‌రావు అన్నారు. వరల్డ్ లివర్ డే సందర్భంగా శుక్రవారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆహారం మితంగా తీసుకుంటూ ప్రతి రోజు ఒక గంట వ్యాయామం చేయాలన్నారు. ముఖ్యంగా లివర్ పనితీరును బట్టే శరీరంలోని జీవక్రియలు, జీర్ణక్రియ సక్రమంగా పనిచేస్తాయన్నారు. మెడికవర్ ఆసుపత్రి వైద్యులు ప్రజల ఆరోగ్యం కోసం తమ వంతు బాధ్యతగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు డాక్టర్ ప్రణీత్, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు డాక్టర్ దిలీప్‌రెడ్డి మాట్లాడుతూ... మానవ శరీరంలో గుండె, మెదడు తర్వాత అతి ముఖ్యమైన అవయవం లివర్ అన్నారు. అతిగా ఆల్కహాల్ సేవించడం వల్ల లివర్ దెబ్బతింటుందని తెలిపారు. హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా అన్ని స్పెషాలిటీ వైద్యులు మెడికవర్‌లో అందుబాటులో ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బందికి జుంబాపై శిక్షణతో పాటు ప్రదర్శన నిర్వహించారు. ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేచినేని వనజ అశోక్‌రావు, మేచినేని పవన్‌రావు, వైద్యులు డాక్టర్ వినయ్‌కుమార్, డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, డాక్టర్ రవిమల్లారెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ కర్ణాకర్, ఆపరేషన్స్ మేనేజర్ సాయిచరణ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్త మానవాళికి మార్గదర్శకం ఖురాన్

**-ఘనంగా ఈద్ మిలాప్ వేడుకలు**

**సూర్య-పెద్దపల్లి టౌన్01:**

మానవ జీవన పరమార్థం,సర్వ మానవ సోదర్భావం,సౌభ్రాతృత్వం,రంజాన్ నెలలో ఉపవాసాలు,తదితర విషయాల పై జమాత్-ఇ-ఇస్లామీ హింద్ జిల్లా అద్యక్షుడు ముజామిల్ ఇర్ఫాన్ అద్యక్షత న పట్టణ అద్యక్షుడు ఎం.ఎ.హెచ్ జావీద్ ఆద్వర్యంలో స్థానిక ఎంబీ గార్డెన్ అవరణలో ఈద్ మిలాప్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ,జమాత్-ఇ-ఇస్లామీ హింద్ రాష్ట్ర అసిస్టెంట్ డైరెక్టర్ ఆరీఫ్ ఇర్ఫాన్ హాజరయ్యారు. ముందుగా రంజాన్ మాసంలో ఖురాన్ విశిష్టతపై నిర్వహించిన పోటీల్లో గెలిపొందిన ముస్లిం విద్యార్థినీలకు గడ్డం వంశీకృష్ణ చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు.అనంతరం జమాత్-ఇ- ఇస్లామీ హింద్ విద్యాశాఖ రాష్ట్ర అసిస్టెంట్ డైరెక్టర్ ఆరీఫ్ ఇర్ఫాన్ మాట్లాడుతూ భారత దేశము కుల మతాలకు అతీతంగా మానవులు అంతా సమానమేనని,అందరు కరుణ, దయా గుణం, క్షమాగుణంతో మెలగాలని పవిత్ర ఖురాన్ గ్రంధము భోదిస్తున్నదని తెలియపరిచారు.ఈపవిత్ర రంజాన్ మాసంలో



రోజూ ఉపవాసం ఉండటం వలన ఆరోగ్యంతో పాటు, దైవభక్తి,ఇతరులపై సమాన భావం కలుగుతుందని పేర్కొన్నారు.పవిత్ర ఖురాన్ గ్రంధము సమస్త మానవాళికి మార్గదర్శకమని వారు తెలిపారు.

**కాకా స్ఫూర్తితో అన్నివర్గాల ప్రజలకు సేవలందిస్తా...**

**-పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణ**

భారత దేశంలో మాత్రమే సర్వమత సమ్మేళనం ఉంటుందని,విభిన్న మతాలు మరియు సంస్కృతుల గురించి తెలు సుకోవడానికి మరియు వివిధ రంగాల నుండి కొత్త స్నేహితులను ఏర్పరుచుకోవ డానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.మాజీ కేంద్ర మంత్రి గడ్డం వేంకట స్వామి (కాక) నాలుగు సార్లు పెద్దపల్లి ఎంపీగా,కేంద్ర మంత్రిగా ఈ ప్రాంత ప్రజలకు ఎనలేని సేవలం దించారని గుర్తుచే శారు. కాకా స్ఫూర్తితో ఈ ప్రాంత ప్రజలకు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రజల దాహార్తిని తీర్చేందు కుగాను బోరుబా వులను నిర్మించడం తోపాటు అనేక సేవాకార్యక్రమాలను చేపట్టామన్నారు. తాము అధికా రంలో ఉన్నా లేకున్నా ప్రజల మద్యే ఉంటూ ప్రజా సేవాచేస్తూనే ఉంటా మన్నారు. అన్నివర్గాల ప్రజలకు సేవలంది చాలనే పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచానని ఈ ప్రాంత ప్రజలు తనను ఆదరించి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమ ంలో జమాత్-ఇ-ఇస్లామీ హింద్ పట్టణ అధ్యక్షు లు ఎం.ఎ.హెచ్.జావీద్,సయ్యద్ అయాజ్, ఇక్బాల్ ఉస్సేన్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎలువాక రాజయ్య,కాంగ్రెస్ నాయకులు మందల సత్యనారా యణ రెడ్డి,తాడూరి శ్రీమన్నారాయ, ఎరుకల రమేష్,డాక్టర్ మల్లేశం, ఘన్ శ్యాం శారదా, సయ్యద్ మస్రత్,బొంకూరి కైలాసం, న్యాయవాది మల్లారెడ్డి,రామచంద్ర మిషన్ శిక్షలు రవిందర్ రెడ్డి, బాలసాని సతీష్ గౌడ్,ఉనుకొండ శ్రీధర్ పటేల్ తోపాటు పెద్ద సంఖ్యలోముస్లింలు,ముస్లిం మహిళలు,హిందూ సోదరులు పాల్గొన్నా రు.



## ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి.

**ఎస్ ఐ నవీన్ కుమార్**

**సూర్య - కథలాపూర్**

ఓటు హక్కును కలిగి ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్ ఐ నవీన్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్ నుండి డి ఎస్ పి ఉమ మహేశ్వర్ రావు ఆద్వర్యంలో కేంద్ర బలగాలు, విద్యార్థులు గ్రామ శివారు వరకు కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో ఉన్న భయాందోళనలు తొలగించి ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఈ కవాతు ను నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు తమ ఓటును నిర్భయంగా, స్వేచ్ఛగా తమకు కేటాయించిన బూతులలో వినియోగించు కోవాలని కోరారు. ప్రజలు రాజకీయ నాయకుల నుండి ఏ ప్రలోభాలకు లొంగకుండా ఓటును వేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్, కోరుట్ల, ఇబ్రహీం పట్నం ఎస్ ఐ లు కిరణ్ కుమార్, అనిల్, కిరణ్ కుమార్ , సిబ్బంది పురుషోత్తం,రాజు, అనిల్, కీర్తి తదితరులు ఉన్నారు.

## అంగన్ వాడి కేంద్రంలో ఆన్యువల్ డేలి

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లో ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల అన్యువల్ డే ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మల్యాల ప్రాజెక్టు సిడిపిఓ నరసింగ రాణి ప్రీస్కూల్ పిల్లలకు సంబంధించి విషయాలను తల్లులతో మాట్లాడుతూ ప్రీస్కూల్ కార్యక్రమాలను చేయడం ద్వారా పిల్లలకు మానసికంగా శారీరకంగా సామాజికంగా అన్ని రకాల అభివృద్ధిలు జరుగుతాయని నైపుణ్యాలతో కూడిన సిలబస్ ప్రకారంగా జరిగే ప్రీస్కూల్ కార్యక్రమాల ద్వారా మంచి అలవాట్లు , సంభాషణ ,సంసిద్ధత, కథ ,అభినయ గీతాలు ,శాస్త్రీయ పరిజ్ఞానం ,సృజనాత్మకత ,ఆటలు యోగ నేర్పించడం జరుగుతుందని దీని ద్వారా పిల్లలలో మంచి క్రమశిక్షణ భావం ఏర్పడుతుందని చుట్టు పరిసరాల లో జరిగే అనుభవాలను పిల్లలు పంచుకోవడం ద్వారా సామాజిక అభివృద్ధి జరిగి మేధావికాసం జరుగుతుందని తల్లులకు వివరించి చెప్పడం జరిగింది తర్వాత ఫ్రీ స్కూల్లో జరిగే కార్యక్రమాలను పిల్లలు చేసి చూపించడం జరిగింది. పిల్లలకు వచ్చే విద్య సంవత్సరం ప్రాథమిక పాఠశాలకు వెళ్లడానికి అర్హతగా అంగన్వాడి నుండి ఇచ్చే ఫ్రీ స్కూల్ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది ఇంకా ఈ కార్యక్రమానికి కొడిమ్యాల సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉమా ఏఎన్ఎం స్వరూప అంగన్వాడీ టీచర్ లు విజయలక్ష్మి, సుజాత, మమత, కవిత, స్వప్న, సుజాత ,హసీనా, కాంతమ్మ, లావణ్య, అర్చన, ఆశా కార్యకర్తలు శ్యామల, పద్మ, సత్య,లు అంగన్వాడీ హెల్పర్లు అంజలి, పద్మ, సుజాత, శాంతమ్మ, హనుమవ్వ, గంగవ్వ, కనకమ్మ, కౌసల్య, ప్రీస్కూల్ పిల్లల తల్లులు ప్రీస్కూల్ పిల్లలు హాజరు కావడం జరిగింది.

## రెప్యూటెడ్ స్కీం కొరకు జూనియర్ కళాశాలల నుండి దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల**

2024-25 విద్యా సంవత్సరానికి గాను రెప్యూటెడ్ జూనియర్ కళాశాలల స్కీం కొరకు జిల్లాలోని అర్హత గల జూనియర్ కళాశాలల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఎస్సి/ఎస్టి /బిసి/ఈబిసి, దివ్యాంగులు, మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులకు ప్రైవేట్ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు కల్పించుటకు గాను, జగిత్యాల జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలల నుండి రెప్యూటెడ్ జూనియర్ కళాశాలలను నూతనముగా ఎంపిక చేయుటకు అర్హత రెసిడెన్సియల్ వసతి కలిగిన విద్యాబోధనలో ఉన్నత ప్రమాణాలు కలిగి, కంపిటేటివ్ పరిక్షలలో ఎక్కువసంఖ్య ఉత్తీర్ణతా శాతము కల్గి ఉండాలన్నారు. ఆసక్తి గల కళాశాలలు తమ కళాశాలల 5 సంవత్సరములకు సంబంధించిన అకాడమిక్ ప్రొఫైల్ తో పాటుగా ఈ-పాస్ వెబ్ సైట్ ద్వార https://telanganaepass.cgg.gov.in ఆన్ లైన్ లో తమ కళాశాలల ఈపాస్ యూజర్ ఐడి, పాస్ వర్డ్ తో లాగిన్ అయి తమ కళాశాలలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు ఈ నెల 27 చివరి తేది అన్నారు. ఈ నెల 28 సాయంత్రం 5 గంటల లోగా జగిత్యాలలోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. కళాశాల బి ఐ ఈ అనుబంధ దృవీకరణ పత్రములు, కళాశాల భవనము, హాస్టల్ వసతి వివరాలు, కళాశాల క్లాసు రూమ్స్, డార్మిటరీ హాస్టల్స్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ వివరాలు, కళాశాల అకాడమిక్ రికార్డు, ఇంటర్మీడియట్ రిజల్టు లో కళాశాల ఉత్తీర్ణతా 90 శాతము, మొదటి శ్రేణిలో 50 శాతము ఉత్తీర్ణతా కలిగి ఉండాలన్నారు. ఐఐటి/జెఇఇ/ఎఇఇఇఇ/ యంసెట్ కంపిటేటివ్ పరీక్షలో సాధించిన ఫలితాల వివరాలు, ఫ్యాకల్టి వివరాలు వారి సీనియారిటీ వివరాలు కళాశాల ల్యాబ్, లైబ్రరీ వివరాలు సమర్పించాలన్నారు. ఎంపిక కాబడిన కళాశాలలో చదువుచున్న విద్యార్థులకు ట్యూషన్ ఫీజు క్రింద ప్రతి విద్యార్థికి రూ.35,000, ప్రతి విద్యార్థికి పాకెట్ మనీ క్రింద రూ.లు 3000 ప్రతి సంవత్సరం మంజూరు చేస్తామన్నారు.

## జగిత్యాల పిఎంఆర్ గ్రాండ్ హోటల్ లో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ తనిఖీలు

**- పురుగులు పట్టిన దినుసుల గుర్తింపు - హోటల్ సీజ్ చేసిన అధికారులు**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ బై పాస్ రోడ్డు లో గల పి ఎం ఆర్ గ్రాండ్ హోటల్ లో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అనూష శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అనూష మాట్లా డుతూ ఈ హోటల్ పై కోర్టులో కేసు నడుస్తుందన్నారు. వినియోగదారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హోటల్లో కిచెన్ రూమ్,స్టోర్ రూమ్ ను తనిఖీ చేశామని తనిఖీల్లో భాగంగా స్టోర్ రూం లో పురుగులతో నిండిన బియ్యం, నువ్వులు, పప్పులు మొదలగు సామాగ్రి ఉన్నాయని గుర్తించామన్నారు. కాలం చెల్లిన ఫుడ్ రా మెటీరియల్స్ వాడుతున్నట్లు గుర్తించి స్టోర్ రూమ్, కిచెన్ ను సీజ్ చేసామని తెలిపారు. అనంతరం కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఖరీదైన హోటల్ లా నమ్మించి... భోజన ప్రియులను వంచన చేసి జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఖరీదైన హోటళలో ఒకటైన పి ఎం ఆర్ గ్రాండ్ హోటల్ నిత్యం వినియోగదారులతో రద్దీగా ఉంటుంది. ఆహార నాణ్యత లో రాజీ పడమని చెప్పుకునే హోటల్ యాజమాన్యం నిర్వాకం అధికారుల తనిఖిల్లో బట్టబయలైందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వినియోగదారుల నుండి అధికంగా డబ్బులు వసూలు చేసే హోటల్ నిర్వాహకులు నాణ్యత కు తిలోదకలు ఇచ్చి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, తద్వారా భోజన ప్రియులను వంచిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇదే కాకుండా జిల్లాలో అనేక హోటల్లు కనీస శుభ్రత కూడా పాటించడం లేదని, ఇప్పటికైనా అధికారులు హోటల్ లపై తనిఖీలు చేపట్టి వినియోగదారులకు సేఫ్టీ తో కూడిన ఆహారం అందేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## పంట కోత ప్రయోగాల ద్వారా దిగుబడి అంచనా



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పంట కోత ప్రయోగాల ద్వారా దిగుబడి అంచనా వేయడం జరుగుతుందని ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్ తెలిపారు. శుక్రవారం డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ ఉప సంచాలకులు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వరి పంట కోత ప్రయోగాలను ధర్మారం మండలంలోని రాచపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 397 లోని పి.లక్ష్మయ్య పొలంలో నిర్వహించడం జరిగింది. పంట పొలంలో ఎంపిక చేసిన భూభాగంలో వరి పంటను 5 మీటర్ల పొడవు, 5 మీటర్ల వెడల్పుతో పంటకోత ప్రయోగం నిర్వహించడం జరిగిందని, ఇందులో 24 కిలోల 250 గ్రాముల దిగుబడి వచ్చిందని అన్నారు. అనంతరం గ్రామంలో ఐకెపి సెంటర్ ను పరిశీలించి దిగుబడుల వివరాలు, తేమ శాతం, ధరల వివరాలు తెలుసుకొన్నారు . అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉన్న ఆటోమేటిక్ వెథర్ స్టేషన్ ను పరిశీలించడం జరిగింది. అంతేకాకుండా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో ఉపగణాంక అధికారులు, మండల ప్రణాళిక అధికారులతో సమావేశం నిర్వహించి అన్ని పంట కోత ప్రయోగాలు సూపర్విజన్ చేయాలని, ఇందులో వెరైటీలు, ధరలు అడిగి తెలుసుకోవాలని ఇట్టి ధాన్యము వినియోగం ఏ విధంగా జరిగిందో కూడా తెలుసుకోవాలని, యాన్యువల్ సర్వే ఆఫ్ ఇండియా ఇండస్ట్రీస్ కు సంబంధించిన సర్వే ప్రగతి నివేదికలు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపగణాంక అధికారులు శ్యాంసుందర్, నగేష్, లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, గురువయ్య, షబానా,మండల ప్రణాళిక, స్టాటిస్టిక్స్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మే 18 లోపు అర్హత పరీక్ష లేకుండా శ్రీమతి దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళ టెక్నికల్ శిక్షణా సంస్థలో పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులో ప్రవేశం కొరకు అనాధ, నిరుపేద బాలికలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీమతి దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళ టెక్నికల్ శిక్షణా సంస్థ, హైదరాబాద్ నందు పాలిటెక్నిక్ డిప్లమో కోర్సులకు 2024-2025 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి పూర్తి చేసినటువంటి తల్లిదండ్రులు కోల్పోయిన (అనాథ) బాలికలు, తల్లి గానీ, తండ్రిని కోల్పోయిన బాలికలు (పాక్షిక అనాధ), నిరుపేద బాలికలకు ఎటువంటి అర్హత పరీక్ష లేకుండా నేరుగా పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని, 3 సంవత్సరాల పాటు డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఎంపికైన బాలికలకు ఉచిత విద్య, వసతి కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి, అర్హత గల బాలికలు కుల, ఆదాయ (అనాథ బాలికలకు అవసరం లేదు ), మరణ దృవీకరణ పత్రములు (అనాథ బాలికలకు మాత్రమే) బోనఫైడ్, స్టడీ సర్టిఫికేట్, 2 పాస్పోర్ట్ సైజు ఫోటోలతో దరఖాస్తు ఫారంనకు సంబంధిత దృవపత్రాలను జతచేసి పెద్దపల్లి పట్టణం నందు శ్రీనివాస థియెటర్ ఎదురుగా గల బాల రక్షా భవన్ కార్యాలయంలో మే 18వ తేదిలోగా దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు 9032427241 నెంబర్ నందు సంప్రదించాలని తెలిపారు.

# ప్రైవేట్ హాస్పిటల్స్, అంబులెన్స్ డ్రైవర్ల ఆగడాలను అరికట్టండి

## - హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు మొగిలి సతీష్, జిల్లా కార్యదర్శి చింతపాంటి అశోక్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్, మంచిర్యాల ప్రైవేట్ హాస్పిటల్స్ మరియు అంబులెన్స్ డ్రైవర్ ఆగడాలను అరికట్టాలని హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు మొగిలి సతీష్, జిల్లా కార్యదర్శి చింతపాంటి అశోక్ శుక్రవారం కలెక్టర్, డీఎంహెచ్ఓ కి వినతి అందజేశారు. ఈ సందర్భంగా మొగిలి సతీష్ మాట్లాడుతూ కమిషన్లకు ఆశపడి పేషంట్ల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అంబులెన్స్ డ్రైవర్లు అంబులెన్స్ ఓనర్ల పై చర్యలు తీసుకోవాలి అని అదే విధంగా ఇలాంటి అర్హత లేకుండా మేనేజ్మెంట్ చేతులలో మల్టీ హాస్పిటల్ ను ఏర్పాటు చేసి మార్చుకొని విచ్చలవిడిగా వైద్యం అందిస్తున్నటువంటి వైనం కరీంనగర్ లో కనబడుతుంది కరీంనగర్, మంచిర్యాల పట్టణంలోని వందలాదిగా పుట్టగొడుగుల్లాగా హాస్పిటల్లో వెలువడుతున్నాయి.రియాల్టర్స్, వ్యా పారస్తులు, అంబులెన్స్ డ్రైవర్లు ఓనర్లు, సూపర్ స్పెషాలిటీ, మల్టీస్పెషల్టీ అని పెద్ద పెద్ద బోర్డులు పెట్టుకొని కనీసం అర్హత ఉన్న డాక్టర్లు లేకుండా ఈ అన్ని హాస్పిటల్ కి పర్మిషన్స్ ఎట్లా ఇస్తున్నారో జిల్లా వైద్య యంత్రాంగం పట్టి పట్టించుకోకుండా ఏదో ఒక డాక్టర్ పేరుమీద హాస్పిటల్లో స్థాపించి ఓన్లీ అక్కడి నుంచి రెఫర్ చేసుకోవడానికి పేద ప్రజలను నట్టింటో ముంచుతున్నాయి. మేనేజ్మెంట్ చేతిలో నడుస్తున్నటువంటి హాస్పిటల్లో వ్యవహారం ఇదే అదునుగా చేసుకొని ఆర్ఎంపీలు, అంబులెన్స్ డ్రైవర్లు, ఓనర్లు, మధ్యవర్తులు అదునుగా చేసుకొని విచ్చలవిడిగా వ్యాపారంగా మార్చుకుంటున్నారు. మొన్న థైరాయిడ్ ఆపరేషన్ వికటించి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మృతి చెందగా నిన్న సింధూజ మృతి శ్రీలత హాస్పటల్ జరిగిన సంఘటన తెలిసిందే నిన్న గాక మొన్న ఒక డ్రైవర్ అరెస్టు అయిన విషయం తెలిసింది. ఇలాంటి తెలియకుండా కేసులు వందలలో జరుగుతున్నాయి, తెలిసి తెలవక ఏదో ఒక హాస్పిటల్ పేరు చెప్పమంటే అదే ఆధునిగా చేసుకుని హాస్పిటల్ లో కమిషన్లు మాట్లాడుకొని అక్కడ క్వాలిఫైడ్ డాక్టర్ లేకున్నా ఎక్కువ కమిషన్ కు మాట్లాడుకుని అక్కడే జాయిన్ చేసి లక్షల రూపాయలు దండుకొని తిరిగి శవాన్ని చేతిలో పెడుతున్న వైనం కనబడుతుంది కరీంనగర్ లో ఉన్న కొన్ని హాస్పిటల్స్ తో ముందే కుదుర్చుకున్న కమిషన్ల ఒప్పందం ప్రకారం మధ్యమాటలు చెప్పి పేద ప్రజలను తీసుకొచ్చి కరీంనగర్ లో వారికి ఎక్కువ వచ్చే కమిషన్ ఉన్న హాస్పిటల్ లో ఆపదలో ఏం తోచని పరిస్థితులలో ఉన్న పేషంట్లను వారికి అనుకూలంగా ఉన్న హాస్పిటల్లో జాయిన్ చేసి లక్షల రూపాయలు కట్టించి చివరికి శివాని ఇచ్చే వైనం కనబడుతుంది, ఆర్ఎంపీలు, అంబులెన్స్ డ్రైవర్ల ఆగడాలను అరికట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు, అంబులెన్స్ డ్రైవర్ల ఫోన్ పే మరియు గూగుల్ పే నెంబర్లను తీసుకొని పూర్తి విచారణ చేపట్టాలని వారిపై సిబిఐ ఎంక్వయిరీ పెట్టించాలని వాళ్ల యొక్క బ్యాంక్ అకౌంట్ ట్రాన్సాక్షన్స్ చూడాలని ఒక అంబులెన్స్ డ్రైవర్ గా పనిచేసి నెలకు 8 నుంచి10 వేల జీతం ఉన్న వ్యక్తి కొద్ది నెలల్లో 5 నుంచి 10 అంబులెన్సులు కీ ఓనర్, అయితున్నాడంటే వీరి యొక్క అక్రమ సంపాదన పేద అర్థమవుతుంది పేద ప్రజలను అడ్మిట్ చేస్తే వచ్చే కమిషన్ డబ్బులతో అంటే ఎంత లాభం వస్తుందో మీరే గమనించాలి, నార్మల్ అంబులెన్స్ అని, వెంటిలేటర్ అంబులెన్స్ అని, ఆక్సిజన్ అంబులెన్స్ అని వేలల్లో దండుకుంటున్నారు, కొన్ని కరీంనగర్ హాస్పిటల్స్ వాళ్లు మంచిర్యాల్ అంబులెన్స్ వాళ్ళతో ఒప్పందం కుదుర్చుకొని అంబులెన్సు గిఫ్టుగా ఇచ్చి ఆ అంబులెన్స్ ఏ పేషెంట్ అయినా మంచిర్యాల నుంచి వస్తుందంటే వారి యొక్క హాస్పిటల్ లోనే అడ్మిట్ చేసే విధంగా ఒప్పందం కుదుర్చుకొని బీద పేద ప్రజలను మోసం చేస్తున్నారు. దయచేసి మీరు ఇట్లాంటి అంబులెన్సు రిజిస్ట్రేషన్ ఆర్ సి కార్డ్స్ చెక్ చేస్తే ఎవరి పేరు మీద ఉన్నాయి ఏ సొసైటీ పేరు మీద వీరికి గిఫ్ట్ గా ఇవ్వడం జరిగింది ఎందుకు ఇచ్చారు నిజా నిజాలు తెలుస్తాయి వాస్తవానికి ఒక వెంటిలేటర్ కేసుకి క్వాలిఫైడ్ టెక్నీషియన్, లేదా సీనియర్ జిఎన్ఎమ్ కలిగి ఉండాలి అలా ఏమి క్వాలిఫైడ్ లేకుండా విచ్చలవిడి హైదరాబాద్ కి షిఫ్ట్ చేయడం వల్ల మార్గ మధ్యలో చనిపోయిన కేసులు చాలా ఉన్నాయి, మంచిర్యాల జిల్లాలోని పూర్తిగా ఫోకస్ పెట్టి వారి నడుపుతున్న అంబులెన్సుపై చర్యలు చేపట్టాలి, అంబులెన్స్ డ్రైవర్ల అసోసియేషన్ లో అడ్డాలో పాయింట్ రూపకంగా సీరియల్ వైస్ గా ఒక అంబులెన్స్ ఓనర్ మరియు డ్రైవర్ కి 5 నుంచి 10 అంబులెన్సు ఒక రోజు పాయింట్లు కొనుగోలు చేసుకొని ఆరోజు మంచిర్యాల్ పట్టణంలోని ఏ పేషంటున్న వారికి వచ్చే ఎక్కువ కమిషన్లు ఉన్న కొన్ని హాస్పిటల్లో అడ్మిట్ చేస్తే ఐత్త రూపాయలు మరియు కమిషన్లు 30% నుంచి50% తీసుకునుడే కాకుండా వారి అసోసియేషన్ కి వారానికి రెండు రోజులు మందు పార్టీలు ఇప్పిస్తూ ఉంటారు అందుకే మంచిర్యాల పట్టణంలో వందల అంబులెన్సు మరియు హాస్పిటల్లో పుట్టగొడుగుల్లాగా వెలుస్తున్నాయి . వీరిపై పూర్తిగా విచారణ చేపట్టి పేద ప్రజలను కాపాడాల్సిందిగా కోరుకుంటున్నాం హ్యూమన్ రైట్స్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం, అంతవరకు ప్రతి అంబులెన్స్ డ్రైవర్స్, ఓనర్లు సర్టిఫికెట్ లేని డాక్టర్ల పైన, మంచిర్యాల జిల్లాలో కేవలం రిఫరల్ కోసం పెట్టినటువంటి హాస్పిటల పైన పూర్తి విచారణ చేపట్టాలని విచారణ అంతవరకు ఎవరిని వదిలి పెట్టవద్దని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము అని అన్నారు.



# ఆర్టీసీలో కలకలం రేపుతున్న విజిలెన్స్ విచారణ

## - డిపోలో రెండో రోజు కొనసాగిన విచారణ

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ డిపో మేనేజర్ శ్రీకాంత్ ఏసీబీకి పట్టుబడ్డ సంఘటనతో మొదలైన విజిలెన్స్ విచారణ ఆర్టీసీ కార్మికులలో కలకలం రేపుతుంది. ఆర్టీసీ చరిత్రలోనే కార్మికులను వేధిస్తూ వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేసిన సంఘటన సంచలనం సృష్టించగా, మరుసటి రోజు నుండి జరుగుతున్న విజిలెన్స్ విచారణలో అనేక విస్తుబోయే వాస్తవాలు బయటకు వస్తున్నాయి. డ్రైవర్ రవీందర్ ను తన ఉద్యోగాన్ని కాపాడుకోవడం కోసం డీఎం శ్రీకాంత్ డబ్బులు అడిగితే ఇచ్చిన సందర్భంలో ఏసీపీకి పట్టుబడ్డ విషయం అందరికీ తెలిసిందే. కానీ విజిలెన్స్ విచారణలో రవీందర్ తనను వారు అడిగింది 50 వేల రూపాయలు తెలపడంతో మిగతా 20 వేల రూపాయలు ఎవరు తీసుకున్నారనే విషయంపై విజిలెన్స్ అధికారులు విచారణ జరుపుతున్నారు. గురువారం జరిగిన విజిలెన్స్ విచారణలో నలుగురు ఆర్టీసీ ఉద్యోగులు జాఫర్, వెంకటయ్య, రాజమణి, సురేందర్ లను ఆర్ఎంకు అటాచ్ చేయగా, శుక్రవారం రెండో రోజు జరిగిన విజిలెన్స్ విచారణలో సిహెచ్ రవీందర్, స్వామిలను ఆర్ఎంకు అటాచ్ చేశారు. రెండో రోజు శుక్రవారం ఉదయాన్నే వచ్చిన హైదరాబాద్ విజిలెన్స్ అధికారులు, గోదావరిఖని నుండి సీఐ పలువురు డ్రైవర్లను, కండక్టర్లను, అధికారులను, కార్మికులను విచారించారు. విజిలెన్స్ విచారణ జరుగుతున్న సమయంలో పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. వెల్ఫేర్ కమిటీలు కార్మికుల సంక్షేమం కోసం పనిచేయాలని, ఏర్పాటు చేస్తే అవి కార్మికులను ఇబ్బంది పెట్టే కమిటీలుగా మారాయని పలువురు కార్మికులు వారికి వివరించారు. ఇటీవల ఆర్టీఎస్ 2013 ఏరియర్స్ డ్రైవర్లకు వచ్చిన సందర్భంగా ఈ కమిటీ సభ్యులు ఇబ్బందులకు గురిచేసి కొంత డబ్బును వారి నుండి వసూలు చేసి అధికారులకు ఇచ్చినట్లు తెలిపారు. హుజురాబాద్ డిపో లో మాత్రమే కాకుండా వివిధ డిపోల్లో ఇదే తంతు జరుగుతుందని వారు విజిలెన్స్ అధికారులకు వివరించారు. ఈ డీఎంతో పాటు గత డీఎంలకు కూడా కొంత మంది సిబ్బంది కార్మికుల నుండి డబ్బులు వసూలు చేసి ఇచ్చారనే ప్రచారం జరుగుతుంది. కార్మికులు చెప్పిన విషయాలపై విజిలెన్స్ అధికారులు నిజానిజాలను విచారిస్తున్నారు. వెల్ఫేర్ కమిటీ సభ్యుల పని తీరును, వారిపై ఎలాంటి ఆరోపణలు ఉన్నాయన్న విషయాన్ని ఆరా తీస్తున్నారు. రెండు రోజుల విచారణలో తేలిన అంశాలపై మరింత లోతుగా విచారించాలని భావిస్తున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా విజిలెన్స్ అధికారుల విచారణ ఎటు దారితీస్తుందోనని పలువురు కార్మికులు అభిప్రాయపడుతున్నారు.

# రైలు కింద పడి మైనర్ బాలిక ఆత్మహత్య

**సూర్య జగిత్యాల**

జగిత్యాల రూరల్ మండలం చల్గల్ రైల్వే ట్రాక్పై క్రైకేయి (17) అనే బాలిక శుక్రవారం రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతురాలు ఒడిస్సాకు చెందిన బాలికగా గుర్తించారు. రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాగా బాలిక చల్ గల్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇటుక బట్టీల్లో పని చేసే కూలీగా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే మృతురాలు ఆత్మహత్యకు పాల్పడిందా లేక ఎవరైనా హత్య చేసి రైలు పట్టాలపై పడేశారా అన్న సందేహాలు వ్యక్తం అవు తున్నాయి

# కాంగ్రెస్ లో చేరిన జీవన్

**సూర్య మెట్పల్లి**

ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి నాయకుడు దేసెట్టి జీవన్ కాంగ్రెస్ పార్టీలో చేరాడు. ఆయనకు నిజామా బాద్ పార్లమెంట్ నియోజక వర్గ అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డి గెలుపుకోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**సూర్య,రాయికల్**

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి డి ఆర్ డి ఓ సంపత్ రావు అన్నారు.రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న కొనుగోలు కేంద్రాన్ని,అలాగే ఆలూరు గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో, అలియా నాయక్ తండ గ్రామంలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తేమ తక్కువ ఉన్న వరి ధాన్యం తీసుకువచ్చి,మద్దతు ధర పొందాలని ఆయన అన్నారు. వరి ధాన్యం క్వింటాల్ కి గ్రేడ్ ఏ రకానికి రూ. 2203 అని, కామన్ గ్రేడ్ ధాన్యానికి 2183 మద్దతు ధర ప్రభుత్వం కల్పిస్తున్నదని రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సెంటర్ నిర్వాహకులు రైతులకు అన్ని రకాల వసతులు కల్పించి కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.వీరి వెంట ఎంపీడీవో చిరంజీవి ఐకెపి ఎపిఎం శ్రీనివాస చక్రవర్తి,సి సి లు, కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

## - తహసిల్దార్ జాహేద్ పాష.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ జాహేద్ పాషా సూచించారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని చిన్న రాతు పల్లి గ్రామంలో ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించి ప్రతి ఒక్కరం ఓటు హక్కును వినియోగించుకుంటామని వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో సమర్థవంతమైన నాయకుడికి ఓటు వేసి గెలిపించుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ ధీరజ్, ఆర్ ఐ ఉదయశ్రీ, సీనియర్ అసిస్టెంట్ చంద్రకళ, జూనియర్ అసిస్టెంట్లు, సిబ్బంది మహేష్ ,రాజు, అన్వర్ ,విష్ణు ,స్వామి, గ్రామ బివిఎల్వో లు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఇరుగురాల క్రిష్టయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పెద్దపల్లి జిల్లా పెంచికలపేట గ్రామానికి చెందిన ఇరుగురాల క్రిష్టయ్యను నియమిస్తూ జాతీయ రాష్ట్ర కమిటీ నాయకులు నియామక పత్రం అందజేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం విస్తృతస్థాయి సమావేశంలో జాతీయ కమిటీ అధ్యక్షులు ఎస్ వరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్ సూచన మేరకు ఇరుగురాల కృష్ణయ్యను రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమిస్తూ జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు నియామక పత్రం అందజేశారు. ఇరుగురాల క్రిష్టయ్య గత 20 సంవత్సరాలుగా సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ లో క్రియాశీలక పదవులను, అదే విధంగా అంబేద్కర్ యువజన సంఘాలలో వివిధ హోదాల్లో పనిచేశారు. ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ గా కొనసాగుతున్నారు. తన నియామకానికి సహకరించిన, జాతీయ రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, కలవల రామచంద్రం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేష్ , కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, జెరిపోతుల మహేందర్, జిల్లా ఇన్చార్జి, వంతల సంపత్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

## -బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి.

## - రాజన్న సిరిసిల్ల జిల్లా నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేరాలను అరికట్టేందుకు విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యత నివ్వాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సమర్ధవంతంగా, సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తూ నేర విచారణ చేయాలన్నారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి,వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదు అయిన మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, జిల్లాలో ఉన్న పెండింగ్ మిస్సింగ్ కేసులను పోలీస్ స్టేషన్ల వారీగా సమీక్షించి,పెండింగ్ కేసులపై ప్రత్యేకంగా దృష్టి సారించి చేధించేలా కృషి చేయలని అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా గ్రామాల్లో, పట్టణాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు



జరగకుండా , ప్రజలకు భద్రతభావం కలిగేలా విజిబుల్ పోలీసింగ్ కి అధిక ప్రాధాన్యత ఇస్తూ పకడ్బందీగా అమలు చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు వాహనాల తనిఖీలు చేపట్టాలని, అధికారులు, సిబ్బంది గ్రామాల్లో తరచు పర్యటిస్తూ ప్రజలకు సీసీ కెమెరాల ప్రాముఖ్యత, సైబర్



నేరాలు,మహిళ చట్టలు,గంజాయి వలన కలుగే అనర్ధాలపై ఆవాగహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ ప్రజలకు చేరువకావాలన్నారు. జిల్లాలో ఇరు వర్గాల మధ్య మధ్యవర్తిత్వం చేస్తూ అట్టి సమస్యలు పరిష్కరిస్తాం అంటూ, డబ్బులు డిమాండ్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని అలాంటి వారిపై కేసులు నమోదు చేయాలని అధికారులని ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధం అని , నిబంధనలకి విరుద్ధంగా జిల్లాలో పోలీస్ స్టేషన్ల వారిగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయడంతోపాటుగా ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలన్నారు. జిల్లాలో పిడిఎస్ రైస్ అక్రమ రవాణా జరగకుండా పోలీస్ అధికారులు, టాస్పోర్టర్స్ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అక్రమ రవాణా కు మూల కారుకులను గుర్తించి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, జిల్లాలో గంజాయ ఇతర మతుపదార్థాలపై పటిష్టమైన నిఘా ఉంచి సమూలంగా నిర్మూలించాలని అన్నారు.

**-పటిష్ట మైన ప్రణాళికతో లోక్ సభ ఎన్నికల నిర్వహణ.**

జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో లోక్ సభ ఎన్నికలు జరిగేలా ప్రతీ ఒక్క అధికారి కలిసి పని చేయాలనీ సూచించారు.ఎన్నికల సమయంలో శాంతిభద్రతల కి విఘాతం కలిగించే వారిపై నిఘా ఉంచి సబంధిత అధికారుల ముందు బైండోవర్ చేయాలని, ఎన్నికల సమయంలో ఓటర్లని ప్రభావితం చేసే అంశాలపై నిఘా ఉంచి పకడ్బందీగా వ్యవహరించాలన్నారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి ప్రజలకు భద్రత భావాన్ని కలిగించాలని అన్నారు.

ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి,నాగేంద్రాచారి, మురళి కృష్ణ, సర్వర్, సి.ఐ లు,ఎస్.ఐ లు,ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# నయనానందకరం ... లక్ష్మీ నారసింహుని కళ్యాణం , పరవశించిన భక్త జనం

**సూర్య జూలపల్లి**

సకల కళ్యాణ గుణ పరిపూర్ణుడైన దేవదేవుడు వరదహస్తుడై ఆశీర్వదించిన వేళ.. స్వామివారి కరుణా కటాక్ష వీక్షణాలకై భక్తజనం పోటెత్తిన సమయాన.. వేదమంత్రోచ్చారణల నడుమ దిక్కులు పిక్కటిల్లేలా ఓం నమో నారసింహాయ అంటూ నామస్మరణలు మిన్నంటిన శుభ సమయాన.. జగత్కల్యాణం అందర్నీ ఆనందపారవశ్యంతో ముంచెత్తింది. అపూర్వ ఘట్టం భక్త హృదయాల్లో ఆధ్యాత్మిక వైభవాన్ని నింపింది. పెద్దాపురం పులకించింది. తిరుకల్యాణ మహా ఘట్టాన్ని చూసిన భక్తుల హృదయం పరవశించింది. మహాద్భుతంగా లక్ష్మీ నారసింహుడి పరిణయోత్సవ ఘట్టం పెద్దాపూర్ పుణ్య క్షేత్రంలో శుక్రవారం లక్ష్మీనరసింహస్వామి వారి మహాద్భుత పరిణయో త్సవం కనులపండుగగా సాగింది. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను ఉదయం పంచామృతాలతో అభిషేకించి పట్టువస్త్రాలను ధరింపచేసి వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా అలంకారం చేశారు. ధ్వజారోహణ కార్యక్రమం చేసి,ఆలయ ఆవరణలో వైభవోత్స వంగా కళ్యాణ ఘట్టాన్ని ఘనంగా నిర్వహించారు తిరుకల్యాణ మహో న్నత వేడుక వేద మంత్రా లతో, మంగళవాయిద్యాలు, కర్పూర కాంతుల నడుమ అంబరాన్ని తాకింది. సర్వ జగత్తుకూ కల్పవల్లి, పుణ్యాలరాశి అయిన అమ్మవారికి మాంగల్య ధారణ మహోన్నతంగా జరిగింది. ఆ కమనీయ దృశ్యాన్ని తనివితీరా చూసిన ప్రతి హృదయం అంతులేని ఆనందంతో మురిసింది. స్వర్ణాభం ణాలతో అలంకరించిన ఉత్సవమూ ర్తులను వేదిక వద్ద కొలువుదీర్చినది మొదలు జరిగిన ప్రతి ఘట్టం పరమార్థంతో నిండి మనోహరంగా అలరించింది. భక్తుల్లో ఆనందహేల సందడి చేసింది.అనంతరం ఆలయం తరఫున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



## సహకార సంఘం బలోపేతానికి

# విస్తృతమైన స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు

## - తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త ప్రొఫెసర్ ఎస్ఎల్ఎన్ టి శ్రీనివాస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సహకార వ్యవస్థ లో నేషనల్ కౌన్సిల్ ఫర్ కోపరేటివ్ ట్రైనింగ్ అత్యున్నత మైన కేంద్ర సంస్థ గా 1952నుంచి దేశ వ్యాప్తంగా శిక్షణ,పరిశోధన వంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుచున్నదని తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త ప్రొఫెసర్ ఎస్ ఎల్ ఎన్ టి శ్రీనివాస్ తెలిపారు.ఈ సంస్థకి కేంద్ర సహకార మంత్రి అధ్యక్షులుగా వ్యవహరించడం జరుగుతున్నదన్నారు.కేంద్ర సహకారం మంత్రిత్వ శాఖ ఈ సమస్త కార్యక్రమాలను పర్యవేక్షించడం జరుగుతున్నదని చెప్పారు.ఈ సంస్థ 2024సంవత్సరానికి సాధించిన ప్రగతిని పత్రికా ప్రకటన ద్వారా వివరించారు.ఈ సంవత్సరంలో దేశవ్యాప్తంగా 3619శిక్షణ కార్యక్రమాలు నిర్వహించగా,221478 అధికారులు, సిబ్బంది, సహకార సంస్థల సభ్యులు పాల్గొన్నట్లు చెప్పారు.శిక్షణ పొందిన వారిలో జనరల్ కేటగిరీకి సంబంధించిన వారు 45శాతం కాగా షెడ్యూల్ కులాలకు 15శాతం, షెడ్యూల్డ్ ట్రైబ్స్ 13శాతం,ఓ బి సి క్యాటగిరి వారు 27శాతంగా ఉన్నట్లు వివరించారు. అన్ని వర్గాలకి సంబందించిన మహిళలు 31.68శాతం (70,169)గా ఉన్నారు.భారత ప్రభుత్వం ఆదేశాలకు



అనుగుణంగా సహకార రంగంలో విద్యాశిక్షణం ప్రోత్సహించడానికి శ్రీలంక,మలేషియా, మారిషస్ దేశాలతో అవగాహన ఒప్పందాలు చేసుకొనడం జరిగినదన్నారు.సహకార రంగ అభివృద్ధికి భారత ప్రభుత్వం రూపొందించిన వివిధ పథకాలకు సంబంధించి ట్రైనింగ్ మోడల్స్ ను రూపొందించడం జరిగినదన్నారు.2023-24 సంవత్సరానికి వివిధ అంశాలపై70 కేస్ స్టడీస్,83 మేనేజ మెంట్ కేసెస్,103 వ్యాసాలు ప్రచురించడం జరిగింది. 2023-24 సంవత్సరంలో ఎన్సిసిటి కోప్ న్యూస్ బుల్ టెన్ ప్రారంభించడం ద్వారా సహకార రంగానికి సంబంధించిన వివిధ అంశాలను అన్ని భాషలలోనూ ప్రచురించడం జరిగిందన్నారు. సోషల్ మీడియా ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న కార్యక్రమాలను ప్రచారం చేయడం జరుగుతున్నదన్నారు. భారత ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా రానున్న రోజులలో సహకార రంగం బలోపేతానికి విస్తృతమైన స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు అవగాహన శిబిరాలు గ్రామీణ స్థాయిలో నిర్వహించడం చేపట్టాలని నిర్ణయించినారని ప్రొఫెసర్ శ్రీనివాస్ తెలిపారు.

# నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి...

## - కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జువ్వాడి నర్సింగరావు

**సూర్య కోరుట్ల టౌన్..**

కోరుట్ల పట్టణంలో జువ్వాడి భవన్ లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం శుక్రవారం నిర్వహించారు.

ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విచ్చేసి మాట్లాడుతూ ఈనెల 22న కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా తాటిపర్తి జీవన్ రెడ్డి నామినేషన్ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఏం చేసిందని ప్రజల వద్దకు ఓట్లు అడగడానికి వస్తుందో గ్రామాల్లో నాయకులు కార్యకర్తలు నిలదీయాలని కోరారు. గత రెండు రోజుల క్రితం కోరుట్ల నియోజకవర్గానికి చెందిన భారతీయ జనతా పార్టీ,భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన పలువురు ముఖ్య నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారి చేరికను చూసిన మాజీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా నాయకులతో మాట్లాడడం ఎందుకు వస్తున్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క నాయకుని కూడా పట్టించుకోని కేసీఆర్ రేవంత్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి నాయకులను కార్యకర్తలను కలుస్తూ మాట్లాడుతున్నారన్నారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ గత పది సంవత్సరాలు కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కోరుట్ల నియోజకవర్గానికి జగిత్యాల జిల్లాకు ఎన్ని నిధులు తీసుకువచ్చారో చెప్పాలని కోరారు ప్రజల యోగక్షేమాలు పట్టించుకోని నాయకులు ఇప్పుడు ఓట్లు అడగడానికి వస్తున్నారని వారిని ప్రశ్నించాలని కోరారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఈనెల 22న జరగబోయే జీవన్ రెడ్డి నామినేషన్ కు కోరుట్ల నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లో కోరుట్ల నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ తీసుకువచ్చే విధంగా కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో ప్రభుత్వం ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ తోపాటు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు,కొమిరెడ్డి కరంచంద్,కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చ కవిత,పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయీం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, అల్లూరి మహేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి,కౌన్సిలర్లు ఏంబేరి నాగభూషణం,అన్వర్ నాయకులు పుప్పాల ప్రభాకర్, ఎలిశెట్టి భూమారెడ్డి,ఏంబేరి సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు రిజ్వాన్,పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోగ్రాభి,హమీద్,చిట్యాల లక్ష్మీనారాయణ, నజ్జు,దివాకర్, మ్యాకల నర్సయ్య,రజి,కటుకం చంద్రశేఖర్,తునికి సాయి,వీరబత్తిని దశరథం,ఐండ్ల గణేష్,కర్ణకర్,సందీప్,రియాజ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

